## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

నిరంతర వార్తా ప్రవాహం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:262 | గురువారం ఏప్రిల్ 23, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# ఉగ్రవాదానికి భారత్ తలొగ్గదు: ప్రధాని మోదీ



- నివాళులు: గతేడాది పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి ప్రధాని మోదీ ఘనంగా నివాళులర్పించారు.
- కుటుంబాలకు అండగా: ఈ దాడిలో తమ ప్రియమైన వారిని కోల్పోయిన కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.
- బలమైన సంకల్పం: భారత్ ఉగ్రవాదానికి ఎప్పటికీ తలొగ్గదని, ఉగ్రవాదుల కుట్రలు ఎన్నటికీ సఫలం కావని మోదీ స్పష్టం చేశారు.
- ఐక్యతకు పిలుపు: దేశం మొత్తం దుఃఖంలోనూ, ఉగ్రవాదాన్ని ఎదుర్కోవాలనే సంకల్పంలోనూ ఐక్యంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.
- ఘటన నేపథ్యం: 2025 ఏప్రిల్ 22న పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు.

జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్ లో ఉగ్ర దాడి జరిగి నేటికి ఏడాదైంది. ఈ నేపథ్యంలో దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి ప్రధాని మోదీ నివాళులర్పించారు. వారి కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ.. 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టారు. పహల్గామ్‌లో ఉగ్ర దాడి దేశం మొత్తాన్ని కలచివేసిందని మోదీ అన్నారు. ఈ విషాదాన్ని, ఇందులో మరణించిన అమాయకులను ఎప్పటికీ మరచిపోలేమన్నారు. వారిని స్మరించుకుంటున్నట్లు తెలిపారు. ఆ దాడిలో తమ ప్రియమైన వారిని కోల్పోయిన కుటుంబాలకు ప్రధాని సానుభూతి వ్యక్తం చేశారు. దుఃఖంలో, సంకల్పంలోనూ దేశం మొత్తం ఐక్యంగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఉగ్రవాదానికి భారత్ ఎప్పటికీ తలొగ్గదని స్పష్టంచేశారు. ఉగ్రవాదుల కుట్రలు ఎప్పటికీ సఫలం కావన్నారు. కాగా.. గతేడాది ఏప్రిల్ 22న పర్యాటకులపై ముష్కరులు విచక్షణారహితంగా దాడి చేశారు. హిందువులే లక్ష్యంగా జరిగిన ఈ దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడిని ప్రపంచమంతా తీవ్రంగా ఖండించింది. అనంతరం భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టి పాకిస్థాన్‌లోని ఉగ్రమూకల క్యాంపులను నేలమట్టం చేసింది.

2లో..

# రూ.3 వేలకు కక్కుర్తిపడి..

## 26 ప్రాణాలు బలి..!



పహల్గాంలో ఉగ్రదాడి జరిగి నేటికి ఏడాది. కానీ ఆ మారణహోమం మిగిల్చిన విషాదం ఆ 26 కుటుంబాలను ఇంకా వెంటాడుతూనే ఉంది. అయితే ఆ ఉగ్ర ఘటనకు సంబంధించి మరో కోణం వెలుగులోకి వచ్చింది. ఇందులో ఇద్దరు స్థానికుల పాత్ర ఉన్నట్లు తేలింది. దాడికి పాల్పడిన ముగ్గురు పాకిస్థానీ ఉగ్రవాదులకు వారు ఆశ్రయం కల్పించారని, చెప్పే అవకాశం ఉన్నా.. పోలీసులకు సమాచారం ఇవ్వకుండా వారి గురించి రహస్యంగా ఉంచారని వెల్లడైంది. ఇందుకోసం వారు రూ.3 వేలు తీసుకున్నట్లు ఎన్ఐఏ విచారణలో తేలింది.గత ఏడాది ఏప్రిల్ 21 రాత్రి 10.30 గంటల సమయంలో స్థానికులు పర్వేజ్ అహ్మద్, బషీర్ అహ్మద్ వద్ద ముగ్గురు ఉగ్రవాదులు ఆశ్రయం పొందారు. ఆ సమయంలో వారి వద్ద ఆయుధాలు కనిపించాయి.


2లో..

# లైంగిక దాడి చేసి..

## కేబుల్‌తో హత్యచేసి: దిల్లీలో ఐఆర్ఎస్ కుమార్తె హత్య..!

దేశ రాజధాని దిల్లీలో ఐఆర్ఎస్ అధికారి కుమార్తె హత్యకు గురయ్యారు. అమర్ కాలనీలోని నివాసంలో బుధవారం ఉదయం ఈ ఘటన జరిగింది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఈరోజు ఉదయం ఐఆర్ఎస్ అధికారి, ఆయన భార్య జిమ్‌కు వెళ్లారు. అప్పుడు వారి కుమార్తె ఒక్కరే ఇంట్లో ఉన్నారు. వారు ఇంటికి తిరిగి వచ్చి చూసేసరికి ఆమె అనుమానాస్పద స్థితిలో ప్రాణాలు కోల్పోయి కనిపించింది. దీనిపై సమాచారం అందడంతో.. పోలీసులు, ఫోరెన్సిక్ బృందాలు ఘటనాస్థలాన్ని పరిశీలించాయి. గతంలో ఆ ఇంట్లో పనిచేసిన యువకుడే ఈ ఘాతుకానికి పాల్పడి ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. ఆరు వారాల క్రితమే అతడిని పనిలో నుంచి తొలగించారు.

2లో..



# ఆర్టీసీ సమ్మెతో బస్సులకు రెస్ట్



- డిపోలకే పరిమితం అయిన బస్సులు
- డిపోల ముందు ధర్నాలతో కార్మికుల నిరసన
- నగరంలో అద్దె బస్సులను ఫ్రగీ తిప్పిన ప్రభుత్వం
- చాన్నాళ్లకు ఆటోలు, క్యాబ్‌లకు పెరిగిన గిరాకీ
- కరీంనగర్‌లో లారీని ఢీకొట్టిన అద్దె బస్సు
- నగరంలో మెట్రో సర్వీసులను పొడగించిన సర్కార్
- కార్మికుల సమస్యలపై సానుకూలంగా ఉన్నాట్లు ఎండి వెల్లడి

చాలాలకాలం తరవాత ఆర్టీసీ బస్సులు సేదదీరుతున్నాయి. సమ్మె కారణంగా అన్ని బస్సులు ఆయా డిపోలకే పరిమితం అయ్యాయి. తెలంగాణ వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికుల సమ్మె కొనసాగుతోంది. ప్రభుత్వంతో చర్చలు విఫలం కావడంతో మంగళవారం అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగారు. పేజి 2లో ▶

# దావోస్, గ్లోబల్ సమ్మిట్ పెట్టుబడులపై ఆరా

## ఎంవోయూలు కుదుర్చుకున్న కంపెనీలకు భూ కేటాయింపులు



ప్రముఖ కంపెనీలకు తొలి వెడతలో భూములు
అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ సూచన

ఎంఓయూలు కుదుర్చుకున్న కంపెనీలకు వివిధ ప్రాంతాల్లో కేటాయించాల్సిన భూములకు సంబంధించి పెండింగ్ భూసేకరణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.కంపెనీలకు కల్పించాల్సిన సౌకర్యాలు, భవిష్యత్ అవసరాలకు సంబంధించి ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలని సూచించారు. పెట్టుబడులకు సంబంధించి దావోస్, తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో పలు కంపెనీలతో జరిగిన ఎంఓయూలు, పురోగతిపై సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి చర్చించారు.


2లో..

# ఎస్‌బిఐ బ్యాంకులో రూ.6.87 కోట్ల మోసం



తాళ్లపూడి: తూర్పుగోదావరి జిల్లా తాళ్లపూడి మండలం ప్రక్కిలంక ఎస్‌బీఐ బ్రాంచ్‌లో భారీ మోసం వెలుగుచూసింది. కవల వెంకట నరసింహం అనే వ్యక్తి.. బ్యాంకు సిబ్బందితో కుమ్మక్కై మోసపూరితంగా రూ. 6.87 కోట్ల విలువైన 25 ఏబీఎల్ రుణాలు పొందినట్లు అధికారులు గుర్తించారు. 2019 జూన్ 15 నుంచి సెప్టెంబర్ 4 మధ్య ఈ మోసం జరిగినట్లు తాజాగా గుర్తించిన అధికారులు.. సీఐడీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసుకున్న సీఐడీ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# ఆర్టీసీ కార్మికులు సమ్మె విరమించాలి: మంత్రి పొన్నం



2లో..

# జగన్ ఆదేశాలతోనే..

## పెద్ద దస్తగిరి హత్య జరిగింది: మంత్రి సవిత

అమరావతి: జగన్ ఆదేశాలతోనే పెద్ద దస్తగిరి హత్య జరిగిందని మంత్రి సవిత ఆరోపించారు. అధికారం, డబ్బు కోసం ఎవరినైనా చంపించడం జగన్ నైజమని ధ్వజమెత్తారు. వైకాపా ఎన్నికల గుర్తు ఫ్యాన్.. కాస్తా గొడ్డలిగా మారుతోందని మంత్రి మండిపడ్డారు. ఎప్పుడూ శవరాజకీయాలు చేసే జగన్.. పెద్ద దస్తగిరి చనిపోతే.. వారి కుటుంబాన్ని ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు. వైకాపా కార్యకర్తలంతా విషనాగు పడగ కింద ఉన్నారని వ్యాఖ్యానించారు.




## ఆ విద్యార్థినులపై లైంగిక వేధింపులు నిజమే: డా.రాయపాటి శైలజ



విజయవాడ: ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాల విద్యార్థినులపై లెక్చరర్ లైంగిక వేధింపులంటూ మహిళా కమిషన్‌కు ఓ మెయిల్ వచ్చింది.

2లో..

# కేసీఆర్, హరీశ్‌రావులకు హైకోర్టులో ఊరట



హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై విచారణ నిమిత్తం ఏర్పాటు చేసిన జస్టిస్ ఘోష్ కమిషన్‌పై దాఖలైన పిటిషన్‌లపై హైకోర్టు బుధవారం తీర్పు వెలువరించింది. ఈ వ్యవహారంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావులకు ఊరట కల్పించింది.

2లో..

# మేడిగడ్డలో ఏం జరిగిందో మళ్లీ విచారణ జరిపించాలి:



2లో..



ప్రగతి విద్యానికేతన్ స్కూల్ గ్రాడ్యుయేషన్ వేడుకల్లో విద్యార్థులకు మెడల్స్ తో పాటు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ల ప్రధానం.... పాల్గొన్న స్కూల్ టీచర్స్ కరస్పాండెంట్. విద్యాసంస్థల డైరెక్టర్

## కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి ప్రియమిత్రుడు గంజి చంద్రమౌళి వారి కుమారుడు గంజి శివ వారి కుటుంబ సభ్యులకు అందరికీ ప్రగాఢ సానుభూతి తెలియజేసినారు



**జనసముద్రం న్యూస్ మే 23 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ రిపోర్టర్ అలవాల రవికుమార్**

చంద్రమౌళికాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకులు మాకు అత్యంత ఆప్తులు గంజి చంద్రమౌళి గారి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తూన్న మున్సిపల్ ఫ్లోర్ల లీడర్ కోతి సంపత్ రెడ్డి గారు, మూడో వార్డ్ కౌన్సిలర్ సులువ నాగలక్ష్మి చంద్రశేఖర్,19వ వార్డు కౌన్సిలర్ కృష్ణ గారు,14 వ వార్డ్ కౌన్సిలర్ దగ్గుపాటి బాబు రావు గారు, మైనార్టీ నాయకులు సైదా గారు, మూడో వార్డు బూత్ ఇంచార్జ్ నాగేంద్రబాబు,మరియు నాయకులు

## పాపమ్మ బస్తిలో చలివేంద్రాన్ని ప్రారంభించిన పట్వారీ శశిధర్

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 23**

ఆల్విన్ కాలనీ 124 డివిజన్ పాపమ్మ బస్తీ లో బుధవారం రోజున చలివేంద్రం ఏర్పాటు చేయటం జరిగింది. "పాపమ్మ కాలనీ ఫౌండర్" కీ.శే.పాపమ్మ జ్ఞాపకార్థంగా వారి కుమారుడు సీనియర్ నాయకులు పొన్న రాంచందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం కార్యక్రమానికి "ఆల్విన్ కాలనీ 124 డివిజన్ సీనియర్ నాయకులు" పట్వారీ శశిధర్ ని ముఖ్యఅతిధిగా ఆహ్వానించటం జరిగింది. వారి ఆహ్వానంమేరకు చలివేంద్రం కార్యక్రమంలో పాల్గొని రిబ్బిన్ కట్ చేసి ప్రారంభించటం జరిగింది.



ఈ సందర్భంగా పట్వారీ శశిధర్ మాట్లాడుతు ఈ తీవ్ర గ్రీష్మ కాలంలో వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని "ప్రజల దాహం తీర్చేందుకు" చల్లని నీళ్లు అందించటం కంటే గొప్ప దానం లేదని అన్నారు.ఇది కేవలం సేవ కాదు మన బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాగయ్య,వెంకట్ రావు,రాందాస్, శ్రీను, నందు, అప్పల కొండ, అజీజ్, రాజా రాం,బాబ్జి, ప్రవీణ్, కాలనీవాసులు మరియు టీం పట్వారీ తదితరులు పాల్గొన్నారు..

## ఉరి వేసుకొని ఒకరి ఆత్మహత్య,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 22,2026:**

భీమారం గ్రామానికి చెందిన పోటు తిరుపతిరెడ్డి (50) సంవత్సరాలు అనే వ్యక్తి మంతమ్మ ఆలయం దగ్గర్లోని మామిడి తోటలో మామిడి చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్టు భీమారం ఎస్సై ఏ. రాజేందర్ తెలిపారు, భీమారం ఎస్సై ఏ. రాజేందర్ మాట్లాడుతూ మృతుడు పోటు తిరుపతి రెడ్డి, కొద్దిరోజుల క్రితం వరకు భీమారం మండల కేంద్రంలో పురుగుల మందు దుకాణం నిర్వహించినట్టు, వ్యాపారంలో నష్టం రావడంతో, మానసికంగా కృంగిపోయి ఆత్మహత్యకు పాల్పడ్డట్టు మృతుని భార్య పోటు సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు



## గౌరవ రాష్ట్ర ఇరిగేషన్ డసివిల్ సప్లై శాఖ మాత్యులు శ్రీ ఉత్తంకుమార్ రెడ్డి గారిని, సెక్రటేరియట్లో వారి చాంబర్లో కలిసి వినతి పత్రం

**జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 23 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం ఆర్సి రిపోర్టర్ అలవాల రవికుమార్**

సమర్పించిన,తెలంగాణ రాష్ట్ర ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్( ఐ ఎన్ టి యు సి అనుబంధ,)రాష్ట్ర కార్యవర్గం, రాష్ట్ర ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్, నాయకులు బొలుగురి రవి, చల్ల వెంకటేశ్వర్లు, కె,సిద్ధిరాజు, పరశురాములు, రెమిడాల లింగయ్య, ఉపేందర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు,



# ఆర్టీసీ సమ్మెతో బస్సులకు రెస్ట్

మొదటిపేజీ తరువాయి

దీంతో బస్ డిపోల్లో ఆర్టీసీ బస్సులు నిలిచిపోయాయి. డిపోల వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. సమ్మెతో రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. పలు చోట్ల ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారు. కార్మికుల సమ్మెతో పెద్దపల్లిలో 150 బస్సులు డిపోనకే పరిమితమయ్యాయి. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో ఆర్టీసీ డిపో ఎదుట కార్మికులు ఆందోళన చేపట్టారు. మహబూబ్‌నగర్‌లో 112 బస్సులు డిపోనకే పరిమితం కాగా.. ప్రయాణికుల కోసం 16 విద్యుత్ బస్సులను అధికారులు ఏర్పాటు చేశారు. ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో బస్సులన్నీ డిపోలకే పరిమితమయ్యాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో నగరంలోని పలు ప్రాంతాల్లో ఆర్టీసీ అద్దె బస్సులను నడుపుతోంది. కండక్టర్ లేకుండా వీటిని తిప్పుతోంది. మరోవైపు బస్సులు లేక పలు చోట్ల ప్రైవేట్ వాహనాలను ప్రయాణికులు ఆశ్రయిస్తున్నారు. అన్ని జిల్లాల వ్యాప్తంగా అర్ధరాత్రి నుంచే బస్సులను డిపోలకు పరిమితం చేశారు. రహదారులపై బైఠాయించి తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉదయం నుంచి బస్సులన్నీ నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ వంటి మహానగరంలో దాదాపు రోజుకు 25 లక్షల మంది ప్రజా రవాణాను వినియోగిస్తున్నారు. ఇదే అదనుగా వారు అధిక ఛార్జీలను వసూలు చేస్తున్నారు.కరీంనగర్‌లో ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైంది. ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో ప్రైవేటు డ్రైవర్‌తో నడిపిస్తున్న అద్దె బస్సు లారీని ఢీకొట్టింది. కరీంనగర్‌లోకి కోతిరాంపూర్ బైపాస్ వద్ద బస్సు అదుపు తప్పడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఆర్టీసీ బస్సు ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. పలువురు ప్రయాణికులు గాయపడ్డారు. కాగా, శిక్షణ లేని డ్రైవర్లతో బస్సులు నడిపిస్తుండటం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టీజీఎస్ ఆర్టీసీ కార్మికుల సమ్మెతో హైదరాబాద్ మెట్రో రైల్ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. మెట్రో రైళ్ల సంఖ్య, ఫ్రీక్వెన్సీ పెంచాలని నిర్ణయించారు. ఆర్టీసీ సమ్మె ముగిసేవరకూ 56 మెట్రో రైళ్లను నడపనున్నట్లు అధికారులు వెల్లడించారు. మియాపూర్–ఎల్.బి.నగర్ కారిడార్‌లో 4 నిమిషాల 20 సెకన్ల విరామంతో, అలాగే నాగోల్– రాయదుర్గం కారిడార్‌లో 3 నిమిషాల 40 సెకన్ల విరామంతో రోజంతా గరిష్ఠంగా 56 రైళ్లను నడపనున్నట్లు తెలిపారు. చివరి మెట్రో రైలు సర్వీస్ రాత్రి 11 గంటల తర్వాత కూడా పొడిగించేలా చర్యలు చేపట్టినట్లు మెట్రో అధికారులు పేర్కొన్నారు. అయితే, కార్మికుల సమ్మెతో నగరవాసులు మెట్రో రైళ్లపై ఆధారపడాల్సి

వచ్చింది. ఉదయం నుంచి రైళ్లన్నీ కిక్కిరిసిపోతున్నాయి. నగరంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లేందుకు తండోపతండాలుగా మెట్రోస్టేషన్లకు తరలివస్తున్నారు. పెరిగిన ప్రయాణికుల రద్దీ దృష్ట్యా 56 మెట్రో రైళ్లను నడపాలని అధికారులు నిర్ణయించారు. మరోవైపు కార్మికుల సమ్మెపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి తెలిపారు. సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. కొన్ని సంఘాలు నిజాలను విస్మరించి కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నాయని పేర్కొన్నారు. తెలంగాణలో ఆర్టీసీ బస్సులు నిలిచిపోయాయి. సమస్యలు పరిష్కరించాలంటూ ఆర్టీసీ జేఏసీ సమ్మె బాట పట్టింది. మంగళవారం నాడు అధికారులతో చర్చలు విఫలం కావడంతో ఆందోళనకు దిగారు ఆర్టీసీ కార్మికులు. బస్సులను డిపోలకే పరిమితం చేసి రోడ్లపై బైఠాయించి నిరసనలకు దిగారు. సమస్యలు పరిష్కరించే వరకూ సమ్మె విరమించేది లేదని తేల్చి చెబుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం సమ్మె విరమించాలని కార్మికులను కోరుతోంది. ప్రయాణికుల ఇబ్బందుల దృష్ట్యా బస్సులు నడపాలని సంబంధిత ఉన్నతాధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# దావోస్, గ్లోబల్ సమ్మిట్ పెట్టుబడులపై ఆరా

మొదటిపేజీ తరువాయి

వివిధ రంగాలలో పెట్టుబడులకు సంబంధించి ఇప్పటి వరకు గ్రౌండ్ అయిన కంపెనీలు, పెండింగ్ వివరాలను ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. ఫ్యూచర్ సిటీతో పాటు వివిధ ప్రాంతాల్లో సంస్థలకు ప్రాధాన్యతల వారీగా కేటాయించాల్సిన భూ వివరాలను సీఎంకు తెలిపారు. డేటా సెంటర్లకు అవసరమైన నీటిని ఎస్టీపీల ద్వారా శుద్ధి చేసిన నీటిని వినియోగించుకునేలా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. పెట్టుబడులకు ఒప్పందం కుదుర్చుకున్న సంస్థలను మూడు కేటగిరీలుగా విభజించాలని సిఎం అన్నారు. ేప ర ు న్న బ్రాండ్ సంస్థలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. వీలైనంత త్వరగా ఎంఓయూలు కుదుర్చుకున్న సంస్థలు తమ కార్యకలాపాలు మొదలు పెట్టేలా చూడాలని, ఇందుకు అవసరమైన అన్ని రకాల సదుపాయాలను కల్పించాలన్నారు.

## కాళేశ్వరం పై సీబీఐ విచారణకు సిద్ధమా

### నిజాయితీ ఉంటే ముందుకు రండి

### బీఆర్ఎస్ నాయకత్వానికి మంత్రి పొంగులేటి సవాల్

కాళేశ్వరం ప్రాజెక్ట్ లో ఎలాంటి అవినీతి జరగలేదని పదే పదే చెబుతున్న బీఆర్ఎస్ నాయకులు నిజంగా నిర్దోషులైతే, వెంటనే స్వయంగా సీబీఐ విచారణకు డిమాండ్ చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సవాల్ విసిరారు. కాళేశ్వరం అంశంపై హైకోర్టు 'క్లీన్ చీట్' ఇచ్చిందని తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని మంత్రి తీవ్రంగా విమర్శించారు. నిజంగా ఎలాంటి అవకతవకలు జరగలేదంటే, స్వతంత్ర సంస్థ ద్వారా విచారణకు ఎందుకు వెనుకంజ వేస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. విచారణ జరిగితే అసలు నిజాలు వెలుగులోకి వస్తాయనే భయంతోనే బీఆర్ఎస్ నాయకత్వం వెనకడుగు వేస్తోందని, భారీ ఆర్థిక దోపిడీ, కమిషన్ల వ్యవహారం, కాంట్రాక్టుల లోపాలు అన్నీ బహిర్గతమవుతాయనే భయమే వారిని వెంటాడుతోందని మంత్రి అన్నారు. ఇదే భయంతో బీజేపీతో చీకటి ఒప్పందాలు కుదుర్చుకుని, విచారణను తప్పించుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఒక ప్రకటనలో ఆరోపించారు. వేల కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ నాణ్యతపై ఇప్పటికే తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, మేడిగడ్డ వంటి కీలక నిర్మాణాలు కుంగిపోవడం, పంప్ హౌజ్‌లు దెబ్బతినడం వంటి సంఘటనలు యాదృచ్ఛికం కాదని స్పష్టం చేశారు. ఇవన్నీ ప్రాజెక్టులో జరిగిన పెద్ద ఎత్తున అవినీతికి నిదర్శనాలేనని పేర్కొన్నారు. నాటి టీఆర్ఎస్




ప్రభుత్వంలో జరిగిన అవినీతి, అక్రమాల కారణంగానే కాళేశ్వరం ప్రాజెక్ట్ నాణ్యత దెబ్బతిందని, అదే విధంగా నిర్మించిన చెక్ డ్యాములు కూడా కుప్పకూలిన ఘటనలు ప్రజల ముందు ఉన్న వాస్తవాలేనని మంత్రి గుర్తు చేశారు.లక్ష కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఈ ప్రాజెక్ట్‌లో ఎలాంటి అవినీతి జరగలేదన్నట్టుగా గ్లోబల్ ప్రచారానికి దిగడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని, ఇది టీఆర్ఎస్ పాలనలో పెరిగిన మాయాజాల రాజకీయాలే అని విమర్శించారు. నిజాన్ని దాచేందుకు ప్రచార యంత్రాంగాన్ని వినియోగించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని అన్నారు. బీఆర్ఎస్ నాయకత్వం, ముఖ్యంగా కేసీఆర్ మరియు కేటీఆర్ ఈ అంశంపై స్పష్టమైన సమాధానం ఇవ్వాలని, విచారణ నుంచి ఎందుకు తప్పించుకుంటున్నారో చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజల సొమ్ముతో నిర్మించిన ప్రాజెక్ట్ పై పూర్తి స్థాయి పారదర్శక విచారణ జరగడం ప్రజాస్వామ్యంలో కనీస బాధ్యత అని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో ఖర్చు చేసిన ప్రతి రూపాయిపై లెక్క చెప్పాల్సిన రోజు దగ్గరలోనే ఉందని, ప్రజల నమ్మకాన్ని ద్రోహం చేసిన వారిని చట్టం ముందు నిలబెట్టే వరకు ప్రభుత్వం వెనక్కి తగ్గదని స్పష్టం చేశారు. నిజం మీవైపు ఉంటే విచారణకు ముందుకు రావాలని లేకపోతే మీ భయం మీ తప్పును నిరూపిస్తుందన్నారు.

# రూ.3 వేలకు కక్కుర్తిపడి..

మొదటిపేజీ తరువాయి

ఉర్దూ, పంజాబీ కలగలిసిన భాష మాట్లాడారు. లష్కరే తయ్యిబా అగ్ర కమాండర్, ప్రధాన నిందితుడు సాజిద్ జట్ట్ అలియాస్ అలీభాయ్ గురించి మాట్లాడుకున్నారు. తమ ప్రాంతంలో దాడి జరగడం ఖాయమని వారి మాటల్ని బట్టి అర్థమైనా కానీ, వారు పోలీసులను అప్రమత్తం చేయకుండా మౌనంగా ఉండిపోయారని దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి.

**మినీ స్విట్జర్లాండ్ ఇంకా మూతే...**

ఐదు గంటల పాటు వారి వద్ద ఆశ్రయం పొందిన ఆ ముగ్గురు ఉగ్రవాదులు .. అక్కడే తినేసి వెళ్లిపోయారు. అందుకోసం రూ.3 వేలు ఇచ్చారు. తర్వాత ఏప్రిల్ 22న దాడి జరగడానికి కొన్ని గంటల ముందు మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో ఆ ఉగ్రవాదులు బైసరన్ లోయలోని ఒక కంచె వెనకాల దాక్కొన్నారు. ఆ విషయాన్ని పర్వేజ్ అహ్మద్, బషీర్ అహ్మద్‌లు గుర్తించారు. అప్పుడు కూడా పోలీసులకు కానీ.. స్థానిక టూరిస్ట్ ఆపరేటర్లకు కానీ వీరు సమాచారం ఇవ్వలేదని వెల్లడైంది.ఆ ఇద్దరూ తమ గుర్రాలు ఎక్కడానికి పర్యాటకులు ఎవరైనా వస్తారా..? అని మాత్రమే చూసుకున్నారు. మధ్యాహ్నం ఒంటిగంటన్నర సమయంలో కొందరు రాగానే వారిని పహల్గాంలోని బైసరన్‌లోయకు తీసుకెళ్లారు. ఆ తర్వాత కొన్ని గంటలకు అక్కడ కాల్పుల మోత వినిపించడం, ఆ వాతావరణమంతా రక్తసిక్తమవడాన్ని చూశారు. దాంతో తమకేం సంబంధం లేదన్నట్టుగా నిశ్శబ్దంగా అక్కడినుంచి జారుకున్నారని తెలిసింది. ఎన్ఐఏ వారిని గత ఏడాది జూన్ 22న అరెస్టు చేసింది. డిసెంబర్‌లో ఫైల్ చేసిన ఛార్జ్‌షీట్‌లో సాజిద్ జట్ట్ పేరుతో పాటు ఆ స్థానికుల పేర్లను చేర్చింది.

# లైంగిక దాడి చేసి..

మొదటిపేజీ తరువాయి

మత్తు మందు ఇచ్చి.. హోమ్‌స్టేలో అమెరికా మహిళపై అత్యాచారం
ఘటనకు కొన్ని గంటల ముందు అతడు ఇంటి పరిసరాల్లో తిరిగినట్లు సీసీటీవీ దృశ్యాల ఆధారంగా గుర్తించారు. సమయం కోసం వేచి చూసిన నిందితుడు.. ఆమె ఒంటరిగా ఉండటాన్ని గమనించి, ఇంట్లోకి చొరబడి ఉండొచ్చని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. లైంగిక దాడి చేసి, మొబైల్ ఫోన్ ఛార్జింగ్ కేబుల్‌తో గొంతు నులిమి చంపేసినట్టుగా ఉన్న గుర్తులను స్వాధీనం చేస్తున్నారు. అయితే ఈ కేసుకు సంబంధించి అధికారిక ధ్రువీకరణ రావాల్సి ఉంది. ప్రస్తుతం నిందితుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. మృతురాలి తండ్రి ఆదాయపన్ను విభాగంలో సీనియర్ అధికారి. ఆ యువతి ఇంజినీరింగ్ పూర్తి చేసి, యూపీఎస్సీ పరీక్షలకు సిద్ధమవుతోంది.

## 'పాడా' సమావేశంలో ప్రొటోకాల్ రగడ..

అమరావతి: ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో కూటమి నేతల మధ్య ఘర్షణ చోటుచేసుకున్న విషయం తెలిసిందే. అక్కడ నిర్వహించిన 'పాడా' సమావేశంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీపై సీఎం చంద్రబాబు ఫొటో లేకపోవడంతో తెదేపా నేతలు, కార్యకర్తలు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ ప్రొటోకాల్ వివాదం సీఎం చంద్రబాబు దృష్టికి రావడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌తో మాట్లాడారు.ఈ ఘటనలో పార్టీ నేత, మాజీ ఎమ్మెల్యే వర్మ తీరును సీఎం తప్పు పట్టారు. ప్రొటోకాల్, ఫ్లెక్సీలపై ఫొటోల పేరుతో ఘర్షణపడటం సరికాదన్నారు. ఏదైనా పొరపాటు జరిగితే పార్టీ పెద్దలకు, ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని సూచించారు. బహిరంగంగా గొడవపడటం వల్ల లాభం ఉండదన్నారు. ఇలాంటి ఘటనలు క్యాడర్‌కు తప్పుడు సంకేతాలు పంపుతాయన్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని పల్లా శ్రీనివాస్‌కు సూచించారు. మాజీ ఎమ్మెల్యే వర్మకు తగిన సూచనలు చేయాలని ఆదేశించారు.

# పాపులేషన్ మేనేజ్‌మెంట్ విధానం అమలుపై చంద్రబాబు సమీక్ష

మొదటిపేజీ తరువాయి

జిల్లాల వారీగా ఫెర్టిలిటీ రేట్ వివరాలను అధికారులు వెల్లడించారు. అత్యధికంగా కడపలో 1.99, అత్యల్పంగా విశాఖలో 1.32 శాతంగా టోటల్ ఫెర్టిలిటీ రేటు ఉందని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 1.5 సగటుతో టోటల్ ఫెర్టిలిటీ రేటు నమోదు అయినట్లు అధికారులు వెల్లడించారు. ఈ లక్ష్యం 2.1కి పెంచడానికి తగిన కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు.

# కేసీఆర్, హరీశ్‌రావులకు హైకోర్టులో ఊరట

మొదటిపేజీ తరువాయి

జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎలాంటి నిబంధనలూ పాటించలేదని కోర్టు పేర్కొంది. నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలూ చేపట్టవద్దని ఆదేశించింది బ్యారేజీల్లో అవకతవకలపై విచారణ నిమిత్తం జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్‌ను నియమిస్తూ 2024 మార్చి 14న జారీ చేసిన జీవో 6ను సవాలు చేస్తూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు, ఐఏఎస్ అధికారులు స్మితా సభర్వాల్, ఎస్.కె.జోషిలు వేర్వేరుగా దాఖలు చేసిన పిటిషన్‌లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌ల ధర్మాసనం సుదీర్ఘ విచారణ జరిపింది. నేడు తీర్పును వెలువరించింది. కేసీఆర్, హరీశ్‌రావుతోపాటు స్మితా సబర్వాల్, ఎస్.కె.జోషిలకు కూడా కోర్టు ఊరట కల్పించింది.

# మేడిగడ్డలో ఏం జరిగిందో మళ్లీ విచారణ జరిపించాలి:

మొదటిపేజీ తరువాయి



హైదరాబాద్: కూలింది.. కాళేశ్వరం కాదని, కాంగ్రెస్ చేసిన కుట్రలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంశంలో జస్టిస్ పీసీ ఘోష్ ఇచ్చిన నివేదికపై బుధవారం హైకోర్టు ఇచ్చిన తీర్పుపై బీఆర్ఎస్ పార్టీ హర్షం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలోనే కేటీఆర్ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. కేసీఆర్‌పై దుష్ప్రచారం చేసిన వారి చెంప చెళ్లుమనించే విధంగా హైకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. "ఇవాళ గెలిచింది.. తెలంగాణ ప్రజలు, రైతులు, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కృషి చేసిన ఇంజినీర్లు. మూడేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరంపై దుష్ప్రచారం చేసింది. ఇవాళ తెలంగాణలో పారుతున్న ప్రతినీటి బొట్టు కేసీఆర్ కృషే. భూమిపై గోదావరి పారినన్ని రోజులూ కేసీఆర్ చరిత్రను ఎవరూ చెరిపివేయలేరు. అది పీసీ ఘోష్ కమిషన్ కాదు, పీసీసీ నివేదిక అని నేను అప్పుడే చెప్పాను. హైకోర్టు తీర్పుతో అందరికీ ఇవాళ జ్ఞానోదయం కలిగి ఉంటుంది.కాళేశ్వరం కచ్చితంగా తెలంగాణకు వరప్రదాయని. రూ.94వేల కోట్లు ఖర్చు అయితే.. రూ.లక్ష కోట్లు అని దుష్ప్రచారం చేశారు. కాళేశ్వరం అంటే ఒక్క బ్యారేజీ కాదు.. మూడు బ్యారేజీలు. మేడిగడ్డపై చేసిన ఖర్చు రూ.3,800 కోట్లు మాత్రమే. కాంగ్రెస్ కుట్రల వల్లే మేడిగడ్డ బ్యారేజీ కుంగిందని మరోసారి చెబుతున్నా. రాష్ట్రంలో చెక్‌డ్యామ్‌లను బాంబులు పెట్టి పేలుస్తున్నారు. ఈ విషయంలో కేంద్రం ఏం చేస్తోంది?మేడిగడ్డలో ఏం జరిగిందో విశ్రాంత జడ్జితో మళ్లీ విచారణ జరిపించాలి"అని కేటీఆర్ అన్నారు

# రాజకీయ పార్టీలకతీతంగా హిందువులు సంఘటితం కావాలి.

- సనాతన ధర్మంలో హిందువులు ముఖ్య భూమిక పోషించాలి.
- అంబాత్రయ క్షేత్ర వ్యవస్థాపకులు డాక్టర్ ఆదిత్య పరాశ్రీ స్వామీజీ, దక్షిణ మధ్య క్షేత్ర సంఘటన కార్యదర్శి లింగం సుధాకర్ రెడ్డి.

**మహేశ్వరం, ఏప్రిల్ 22, జన సముద్రం న్యూస్:**






రాజకీయ పార్టీల కతీతంగా హిందూ సమ్మేళనాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అంబాత్రయ క్షేత్ర వ్యవస్థాపకులు డాక్టర్ ఆదిత్య పరాశ్రీ స్వామిజి, దక్షిణ మధ్య క్షేత్ర సంఘటన కార్యదర్శి లింగం సుధాకర్ రెడ్డి తెలిపారు. బుధవారం అమీర్ పేట్ లో జరిగిన హిందూ సమ్మేళనంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హిందువుల అస్తిత్వం కోసం ప్రతి ఒక్కరు సంఘటితం కావాలని కోరారు. చట్టసభల్లో జాతీయ గీతం వందేమాతరం పాడని మతతత్వ నాయకులకు మన నాయకులు జతకట్టడం సిగ్గుచేటని పేర్కొన్నారు. హిందువులలో వారి కుట్రలు సాగుతున్నాయని హిందువులలో ఓపికలు నశిస్తే ప్రపంచ పటంలో మతతత్వవాదుల ఉనికి ఉండదని వారు తెలిపారు. హిందువులు ఏ రాజకీయ పార్టీలోనైనా ఉండండి కానీ హిందువులకు అన్యాయం జరిగితే ఏ రాజకీయ పార్టీ అయినా దూరం పెట్టాలని వారు పిలుపునిచ్చా రు. ఆర్ఎస్ఎస్ ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హిందువులలో దేశభక్తి నిర్మాణం కావడానికి సమ్మేళనాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. భారతదేశానికి ఈరోజు విషాదకరమైన రోజని నరహంతకులు 60 మందిని మతాన్ని అడిగి కాల్చి చంపడం దారుణమని వారు ఆవేదన వ్యక్తపరిచారు. మా అస్తిత్వం మా ధర్మం జోలికి వస్తే ఎంతటి నివారినైనా క్షమిం క్షమించేది లేదని వారు హెచ్చరించారు. హిందువుల పై దాడులు జరుగుతున్న మనవాళ్లు వారి ప్రార్థన స్థలాలకు, దర్గాలకు పీర్ల పండుగలకు వెళ్లి విందులు చేస్తూ చిందులు వేయడం సిగ్గుచేటని ఇకపై ఇటువంటి అలవాట్లను మార్చుకోవాలని వారు హితవు పలికారు. మానవజన్మ ఉన్నతమైనదని అందులో భారత దేశంలో హిందువుగా పుట్టడం గర్వకారణమని తెలిపారు. ఈ ధర్మ భూమి లో పుట్టిన హిందువులందరిలో పంచ పరివర్తన స్వభావన సామాజిక సమరసత కలిగి ఉండాలనీ తెలిపారు. మధ్యయుగంలో వచ్చిన విదేశీ దురాక్రమణదారులు, హిందువులలో కులాల పేరుతో విభజించి హిందువులను వేరు చేశారని పేర్కొన్నారు. ఇకముందు ఇంటిలోనే కులం ఇల్లు దాటితే హిందువులం అనే విధంగా ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ మహిళా వక్త పద్మజా భగవత్, సిబిఆర్ ప్రసాద్, బల్వంత్ రెడ్డి, బసవ పాపయ్య గౌడ్, హిందూ సమ్మేళనం అధ్యక్షులు కేజే శివరాజ్, ప్రధాన కార్యదర్శి కాసుల అనంతయ్య గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సాగలి యాదయ్య,అమీర్పేట్ మాణిక్యమ్మగూడా, పెద్దమ్మ తండా, చిన్న తూప్రా, సర్పంచులు పోతుల మల్లమ్మ, జనపల్లి పద్మ, గోల్లూరి రాజు, నేనావత్ రవి నాయక్, సహకార బ్యాంక్ మాజీ వైస్ చైర్మన్ దేవరంపల్లి వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పోతుల నర్సింగ్ పటేల్, మాజీ సర్పంచ్ బసవ శ్రీశైలం గౌడ్, నందీశ్వర్ మాజీ ఎంపిటిసి కుమారి రాయప్ప, వర్కల యాదగిరి గౌడ్, గుండె మోని అంజయ్య ముదిరాజ్, ఆవుల యాదయ్య, సిహెచ్ యాదయ్య, గోల్కొండ రాములు, మాదారం ఆంజనేయులు, రాఘవేందర్ గౌడ్, భూపాల్ రెడ్డి వివిధ గ్రామాల హిందూ సంఘాల నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హనుమకొండ జిల్లాలో ఆర్టీసీ సమ్మె ప్రభావం -- ఎల్కతుర్తిలో ప్రయాణికుల ఇబ్బందులు తీవ్రం





**ఎల్కతుర్తి ఏప్రిల్ 22(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం కేంద్రంలో ఆర్టీసీ సమ్మె కారణంగా సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సులు నిలిచిపోవడంతో గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే రవాణా పూర్తిగా దెబ్బతింది.ముఖ్యంగా ఎల్కతుర్తి ఆర్టీసీ ప్రాంగణంలో ప్రయాణికులు గంటల తరబడి బస్సుల కోసం వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది.పాఠశాలలకు సెలవులు రావడంతో పట్టణాల నుంచి తమ గ్రామాలకు వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారు. ఇతర ప్రత్యామ్నాయ రవాణా సౌకర్యాలు అందుబాటులో లేకపోవడం వల్ల ఖర్చులు పెరగడమే కాకుండా సమయపాలన కూడా కష్టమవుతోంది.ఈ నేపథ్యంలో ఆర్టీసీ కార్మిక సంఘాలు తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతున్నాయి.కార్మికుల సమస్యలు పరిష్కారమైతేనే రవాణా వ్యవస్థ పునరుద్ధరించబడుతుందని వారు అభిప్రాయపడుతున్నారు.ఇక ప్రయాణికులు కూడా ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రవాణా సేవలను తిరిగి ప్రారంభించేలా తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# నక్కలపల్లి గ్రామంలో ప్రోటోకాల్ ఉల్లంఘనపై ఆగ్రహం -- సర్పంచ్ మంగళారం యాదయ్య

**చేవెళ్ల నియోజకవర్గం ప్రతినిధి, జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 22 మొయినాబాద్ మండలం రంగారెడ్డి జిల్లా,**



నక్కలపల్లి గ్రామంలో ఇంటర్నల్ సీసీ రోడ్లు, వీధి దీపాల ఏర్పాటుకు సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమాన్ని ముందస్తు సమాచారం లేకుండా నిర్వహించిన చెవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యపై గ్రామ సర్పంచ్ మంగళారం యాదయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.శంకుస్థాపన తేదీని ఎమ్మెల్యే ముందుగా నిర్ణయించి, కార్యక్రమానికి ముందు రోజు రాత్రి 8:30 గంటలకు మాత్రమే సర్పంచ్‌కు సమాచారం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఆ సమాచారం అందుకున్న వెంటనే సర్పంచ్ గారు "తదుపరి రోజు మధ్యాహ్నం 12:30 తర్వాత మాత్రమే అందుబాటులో ఉంటాం" అని పీఆర్ అధికారులకు, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి స్పష్టంగా తెలియజేసినప్పటికీ, తెలిపిన సమయానికి సుమారు 1 గంట 30 నిమిషాల ముందుగానే వచ్చి, సర్పంచ్, ఉపసర్పంచ్, సభ్యులు లేకుండానే ఉదయం 11 గంటలలోపు శంకుస్థాపన నిర్వహించడం దురదృష్టకరమని పేర్కొన్నారు.అదనంగా, గ్రామానికి సంబంధించిన పలు ప్రధాన సమస్యలపై సంబంధిత శాఖ మంత్రులను కలిసే కార్యక్రమం ముందుగానే 4--5 రోజుల క్రితమే నిర్ణయించబడినందున, సర్పంచ్ గారు మధ్యాహ్నం 12:30 తర్వాత మాత్రమే అందుబాటులో ఉంటామని పీఆర్ అధికారులకు మరియు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి ముందస్తుగా తెలియజేసినట్టు చెప్పారు. ఈ విషయాన్ని పట్టించుకోకుండా కార్యక్రమాన్ని నిర్వహించడం బాధాకరమని తెలిపారు.ఇదే కాకుండా, ఎమ్మెల్యే గారు మధ్యాహ్నం 12:30 గంటలకు గ్రామానికి వస్తారని గ్రామపంచాయతీ సిబ్బందికి, గ్రామస్తులకు ముందుగానే సమాచారం ఇచ్చి, టెంట్ తదితర ఏర్పాట్లు కూడా సర్పంచ్ గారు స్వయంగా చేయించినట్టు తెలిపారు. అయినప్పటికీ, ఆ సమయాన్ని పాటించకుండా ముందుగానే వచ్చి కార్యక్రమం నిర్వహించడం అనుచితమని పేర్కొన్నారు.గ్రామ ప్రథమ పౌరుడు అయిన సర్పంచ్‌ను పక్కన పెట్టి కార్యక్రమం నిర్వహించడం భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 21తో పాటు పంచాయతీ రాజ్ చట్టం 2018 ఉల్లంఘనగా భావిస్తున్నామని ఆయన అన్నారు. ముఖ్యంగా ఎస్సీ సర్పంచ్ పట్ల చిన్నచూపు ప్రదర్శించడం అనాగరికమని తీవ్రంగా ఖండించారు.ఈ కార్యక్రమం కోసం వచ్చిన నిధులు గౌరవ మంత్రి శ్రీధర్ బాబు గారు, మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి గారు, చెవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీమ్ భరత్ గారు మరియు ఇతర పెద్దల కృషితో సమకూరినవని, అయితే ప్రస్తుత ఎమ్మెల్యే గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో గ్రామ అభివృద్ధికి ఎలాంటి సహకారం అందించలేదని విమర్శించారు.అలాగే, ఎమ్మెల్యే అసలు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారా లేదా బీఆర్ఎస్ పార్టీలో ఉన్నారా అనే విషయంపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులను విస్మరించి, బీఆర్ఎస్ నాయకులను ప్రోత్సహించే విధంగా ఎమ్మెల్యే వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.గ్రామ ప్రజాప్రతినిధులను అవమానించే విధంగా వ్యవహరించిన ఎమ్మెల్యే వెంటనే వివరణ ఇవ్వాలని, గ్రామంలోకి వచ్చి కనీసం సమాచారం ఇవ్వకపోవడం కూడా చట్ట విరుద్ధ చర్యగా పేర్కొన్నారు. ఉద్దేశపూర్వకంగానే ఈ విధంగా వ్యవహరించారని భావిస్తూ, వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్‌ల పట్ల ఎమ్మెల్యే వ్యవహారం ఎలా ఉందో ప్రజలకు తెలియజేస్తామని, కాంగ్రెస్ నాయకులను అణచివేయాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.ఇలాంటి ఘటనలు మరోసారి పునరావృతమైతే నిజమైన కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేను నియోజకవర్గంలో తిరగనివ్వరని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నిరంజన్ గౌడ్, వార్డు సభ్యులు శ్రావంతి, స్వాతి, రవీందర్ పాల్గొన్నారు.

# మల్లెలమడుగు లో ఘనంగా ప్రగతి విద్యానికేతన్ గ్రాడ్యుయేషన్ వేడుకలు...





**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

అశ్వాపురం మండలం మల్లెలమడుగు: ప్రగతి విద్యానికేతన్‌లో నిర్వహించిన గ్రాడ్యుయేషన్ కార్యక్రమం పాఠశాల ప్రిన్సిపాల్ జి. ఈశ్వర్ అధ్యక్షతన అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకలకు పాఠశాల కరెస్పాండెంట్ సానికొమ్ము చైతన్య ముఖ్య అతిథిగా హాజరై, సంస్థ ఫౌండర్ కీర్తిశేషులు సానికొమ్ము బ్రహ్మ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా డైరెక్టర్ ఎస్.లక్ష్మి ప్రసన్న, ప్రిన్సిపాల్ జి. ఈశ్వర్ విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మక ప్రసంగాలు చేశారు. విద్య యొక్క ప్రాముఖ్యత, క్రమశిక్షణ, మరియు భవిష్యత్ లక్ష్యాల సాధనపై వారు విపులంగా వివరించారు.కార్యక్రమంలో విద్యార్థులు తమ ప్రతిభను ప్రతిబింబించేలా వివిధ సాంస్కృతిక, విద్యా కార్యక్రమాలు నిర్వహించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడమే కాకుండా, వారి సృజనాత్మకతకు మంచి వేదిక లభించిందని కరెస్పాండెంట్ సానికొమ్ము చైతన్య మరియు తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

# అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ..!

**వెల్దండ,ఏప్రిల్,23 (జనసముద్రం న్యూస్)**



వెల్దండ మండలంలోని పోతేపల్లి గ్రామంలో బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ జీవి శ్యాం ప్రసాద్ లాల్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. కూలీలకు పని ప్రదేశంలో త్రాగునీరు, మెడికల్ కిట్టులు అందుబాటులో ఉంచాలన్నారు,ఈ సందర్భంగా సర్పంచ్ తగుళ్ల కొండల్ యాదవ్ అదనపు కలెక్టర్ మరియు ఎంపీడీవోలను శాలువాలతో ఘనంగా సత్కరించి సన్మానించారు.అనంతరం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి, పాఠశాల భవనంలో ఒక గది ప్రైవేట్ వ్యక్తుల ఆధీనంలో ఉండటంపై అదనపు కలెక్టర్ ఆరా తీశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసి త్వరలో గృహప్రవేశాలు నిర్వహించేలా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఈసం కృష్ణయ్య, ఎంపీఓ లక్ష్మణ్, ఏపీవో ఈశ్వర్ జీ, పంచాయతీ కార్యదర్శి రూప్సింగ్, టెక్నికల్ అసిస్టెంట్స్, క్షేత్ర సహాయకులు,ఉపాధి హామీ కూలీలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జనగణన కార్యక్రమం జాగ్రత్తగా నిర్వహించాలి,

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 22, 2026:**



జనగణన -2027 కార్యక్రమాన్ని జాగ్రత్తగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు ఇండ్ల గణనపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి చెన్నూర్ మండల తహసిల్దార్ మల్లికార్జున్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ జనగణన కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఇండ్ల గణన కార్యక్రమాన్ని నిబంధనల ప్రకారం చేపట్టాలని, మంచిర్యాల జిల్లాలో గుర్తించబడిన ఇండ్ల జాబితా బ్లాక్ వివరాలను అందించడం జరుగుతుందని తెలిపారు. మే 11వ తేదీ నుండి నిర్వహించనున్న ఇండ్ల గణన కార్యక్రమాన్ని జాగ్రత్తగా నిర్వహించాలని తెలిపారు. రోజురోజుకు ఉష్ణోగ్రత తీవ్రమవుతున్న దృష్ట్యా ఉదయం వేళలో ప్రక్రియ నిర్వహించేలా కార్యచరణ రూపొందించుకోవాలని తెలిపారు. తమ జాబితాలోని ఇండ్ల గణన కొరకు ముందుగా ఆయా ఇండ్ల యజమానులకు సమాచారం అందించినట్లయితే సమయానికి అందుబాటులో ఉంటారని, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమిషనర్ సమన్వయంతో ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు సమయపాలన పాటించాలని, ఇండ్ల గణన కొరకు నియమించబడిన అధికారులు ఎన్నికల విధులు నిర్వహించారని, అనుభవంతో ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. మాస్టర్ ట్రైనర్లు అందిస్తున్న శిక్షణలో ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే నివృత్తి చేసుకోవాలని, క్షేత్రస్థాయిలో ప్రక్రియ నిర్వహించే సమయంలో తలెత్తే సందేహాల నివృత్తి కొరకు గ్రూప్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈ శిక్షణకు హాజరు కాని వారు తరువాత ఏర్పాటు చేసే శిక్షణ కార్యక్రమానికి హాజరై ఇండ్ల గణన ప్రక్రియపై అవగాహన పొందాలని తెలిపారు. భవిష్యత్తులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు, ఎన్నికల నిర్వహణ జనగణన పై ఆధారపడి ఉంటుందని, ఈ నేపథ్యంలో ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. అంతకుముందు మండలంలోని కిష్టంపేటలో గల డిగ్రీ కళాశాల లో కొనసాగుతున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. చెన్నూర్ పట్టణంలో చేపట్టిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నిర్మాణ పనులను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులలో భాగంగా ప్రహరీ గోడ నిర్మాణాన్ని పరిశీలించి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం లో చేపట్టిన అదనపు గదుల నిర్మాణం, భోజనశాల, వంటశాల లను పరిశీలించి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ ఎం పి ఎస్ ఓ ప్రవీణ్ కుమార్, ఫీల్డ్ ట్రైనర్లు సురేందర్, గోపికృష్ణ, ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వెంచర్ల ఏర్పాటు కోసం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి,



- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 22, 2026:**



భూమి అభివృద్ధిలో భాగంగా వెంచర్ల ఏర్పాటు కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో వెంచర్ ఏర్పాటు కొరకు అందిన దరఖాస్తులకు సంబంధించి భూమిని పట్టణ ప్రణాళిక అధికారి సంపత్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వెంచర్ల కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులను సరిచూసి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత

# రోడ్డు భద్రతపై వల్లభాపురం పాఠశాలలో అవగాహన కార్యక్రమం

- పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్దం సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన
- ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి
- రోడ్డు భద్రతపై అవగాహన అవసరం
- ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి
- యువతకు సీఐ వెంకన్న పిలుపు
- యువతే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలకు బలి ట్రాఫిక్ సి ఐ

**ఎల్కతుర్తి ఏప్రిల్ 22(జనసముద్రం)**






హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్లభాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్దం సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఖాజిపేట ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకన్న ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు, గ్రామ యువకులకు రోడ్డు భద్రత నియమాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీఐ వెంకన్న మాట్లాడుతూ దేశంలో ప్రకృతి వైపరీత్యాల కంటే రోడ్డు ప్రమాదాల వల్లే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారని, అందులో ఎక్కువ శాతం యువతే ఉన్నారని తెలిపారు. రోడ్డు భద్రతపై సరైన అవగాహన లేకపోవడం ప్రధాన కారణమని పేర్కొన్నారు.తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా అరైవ్ అలైవ్ అనే ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్నదని వివరించారు.18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు గల బాల బాలికలకు వాహనాలు ఇవ్వకూడదని, అలా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ద్విచక్ర వాహనాలపై ఇద్దరికంటే ఎక్కువ మంది ప్రయాణించకూడదని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు.అధిక వేగంతో వాహనాలు నడపడం, అనవసరంగా శబ్దాలు చేయడం ప్రమాదకరమని తెలిపారు.ట్రాఫిక్ సంకేతాలను తప్పనిసరిగా పాటించాలని, ప్రతి ఒక్కరూ తమ ప్రాణం విలువ తెలుసుకొని జాగ్రత్తగా ప్రయాణించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్ఐ శోభారాణి, ఏఏపీసీ చైర్మన్ నీరజ,ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, వెంకట స్వామి, పద్మలత, వెంకట సుహాసిని, కళ్యాణి, రమాదేవి, శోభారాణి, అఖిల, ప్రేమ్ ప్రసాద్ రావు తదితరులు, గ్రామ యువకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి ట్రంక్ కాలువ పనులు వేగవంతం చేసి వర్షాకాలానికే గోదావరి జలాలు అందించాలి.

- అధికారులు అలసత్వం వీడి పనులు ముమ్మరం చేయాలి.
- గోదావరి జలాలతో ఉభయ జిల్లాలు సస్యశ్యామలం అవుతాయి.
- సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ సమీక్షా సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 22:**





సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లో భాగమైన సత్తుపల్లి ట్రంక్ కాలువ పనులను వేగవంతం చేసి రాబోయే వర్షాకాలానికి సత్తుపల్లి ఆయకట్టుకు గోదావరి జలాలు అందించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. బుధవారం సత్తుపల్లి నియోజకవర్గంలోని యతలకుంటలో ఉమ్మడి జిల్లా అధికారులతో కలిసి, అశ్వరావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్, ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సమక్షంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి ముందుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలం తొట్టి పంపు నుంచి యతలకుంట వరకు సాగుతున్న సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ కాలువ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న బ్రిడ్జులు, రోడ్డు క్రాసింగ్లు, కాలువ పనుల అమలులో ఉన్న లోపాలు, సమస్యలపై అధికారులకు పలు సూచనలు చేసి, ఎక్కడా నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా పర్యవేక్షణను మరింత పెంచాలని సూచించారు అనంతరం జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఇంజనీరింగ్ అధికారులు అలసత్వాన్ని విడిచిపెట్టి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సత్తుపల్లి ట్రంక్ కాలువ ద్వారా సుమారు 43 కిలోమీటర్ల పొడవున 1.46 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించే లక్ష్యంతో ప్రభుత్వం పనులు చేపట్టిందన్నారు. మొత్తం రూ.700 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన పనుల్లో ఇప్పటివరకు సుమారు రూ.600 కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయని తెలిపారు.యతలకుంట టర్మినల్‌కు సంబంధించిన మొత్తం 1.78 కిలోమీటర్ల పనుల్లో చివరి 30 మీటర్ల పనులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని 15 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. గోదావరిలో వరదలు వచ్చేలోపు టర్మినల్ ఎగువ భాగంలోని స్ట్రక్చర్ నంబర్లు 5 నుంచి 10 వరకు ఉన్న పెండింగ్ పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. మే నెలాఖరులోగా అసంపూర్తిగా ఉన్న అన్ని స్ట్రక్చర్ల పనులను పూర్తి చేయాలని, వర్షాకాలానికి ముందే టన్నెల్ ఎగువ భాగంలో ఉన్న ఆరు స్ట్రక్చర్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని సూచించారు. భూసేకరణకు అవసరమైన నిధులు పూర్తిగా మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. కోర్టు కేసులు లేదా భూసంబంధిత సమస్యల కారణంగా ఎక్కడైనా పనులు ఆలస్యమైతే వెంటనే జిల్లా కలెక్టర్ల దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. చిన్నచిన్న భూ సమస్యల కారణంగా పనులు నిలిచిపోవడం సమంజసం కాదని, రైతులతో చర్చించి సమన్వయంతో సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. సమస్యలను సమయానికి తెలియజేయకుండా పనులు నిలిపివేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. భూసేకరణలో కొన్ని సమస్యలు, అవసరమైన అనుమతులు ఇంకా పూర్తి కావాల్సి ఉన్నప్పటికీ వాటిని త్వరితగతిన పరిష్కరించి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని తెలిపారు. కోర్టు కేసుల కారణంగా మరో ఒక కిలోమీటర్ కాలువ పనులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. ఆయకట్టు ఖమ్మం జిల్లా పరిధిలో ఉండగా, నిర్మాణ పనులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో కొనసాగుతున్నందున ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, అటవీ, పోలీస్ శాఖల అధికారులు సమన్వయంతో సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఒక్క కిలోమీటర్ పనుల కోసం వేల కోట్ల వ్యయం జరుగుతున్న ఈ ప్రాజెక్టులో చిన్న కారణాల వల్ల పనులు నిలిచిపోవడం సరికాదని మంత్రి స్పష్టం చేశారు. ఏ సమస్య వచ్చినా వెంటనే జిల్లా కలెక్టర్లు లేదా ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. యతలకుంట టన్నెల్ నిర్మాణంపై గత ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదని, ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిర్ణయం తీసుకుని కేవలం రెండు సంవత్సరాల్లో టన్నెల్‌ను పూర్తి చేసినట్లు తెలిపారు. ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్, సూపరింటెండింగ్ ఇంజనీర్ ప్రత్యేక దృష్టి పెట్టి అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించి రాత్రింబవళ్లు పని చేసి ఈ సీజన్‌లోనే నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాజీవ్ కాలువ స్టెబిలైజేషన్ ద్వారా ఇప్పటికే సుమారు 1.35 లక్షల ఎకరాలకు నీరు అందించామని మంత్రి తెలిపారు. ఈ సంవత్సరం నాగార్జునసాగర్ జలాలు అందకపోయినా వైరా ఆయకట్టు, తల్లాడ, కల్లూరు, పెనుబల్లి మండలాలకు గోదావరి జలాలను మళ్లించే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా సత్తుపల్లి ట్రంక్ కాలువ ద్వారా వేంసూరు, దమ్మపేట మండలాలకు కూడా నీరు అందించే అవకాశముందని అన్నారు .

నాలుగో పంప్ హౌస్ పనులు పూర్తి అయితే వచ్చే సంవత్సరం అశ్వరావుపేట, దమ్మపేట మండలాలకు గోదావరి జలాలు అందించవచ్చని తెలిపారు. దీంతో మొత్తం 110 కిలోమీటర్ల మేర కాలువ వ్యవస్థ పూర్తవుతుందని, మెయిన్ కాలువతో పాటు మూడు పంప్ హౌస్‌లను వినియోగించి గోదావరి జలాలను ఉభయ జిల్లాల్లోని 8 నియోజకవర్గాలకు సరఫరా చేసే అవకాశం కలుగుతుందని అన్నారు.పాలేరు ప్రాంతానికి గోదావరి జలాలు చేరాలంటే జూలూరుపాడు టన్నెల్ పనులు పూర్తి చేయాల్సిన అవసరం ఉందని, దానిపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. అలాగే ఈ ప్రాజెక్ట్ ద్వారా ఉభయ జిల్లాల్లోని మధ్య తరహా ఇరిగేషన్ ప్రాజెక్టులకు నీరు అందించడమే కాకుండా మారేళ్లపాడు లిఫ్ట్ ఇరిగేషన్‌ను పూర్తి చేసి పినపాక నియోజకవర్గంలో 16,500 ఎకరాలకు నీరు అందించే లక్ష్యంతో ఉన్నామని తెలిపారు.సీతారామ ప్రాజెక్ట్‌కు సంబంధించిన డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణానికి ఇప్పటికే అన్ని నియోజకవర్గాల్లో టెండర్లు పిలిచినట్లు తెలిపారు. జిల్లా యంత్రాంగం సమన్వయంతో భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేస్తేనే ప్రాజెక్ట్‌ను నిర్దేశిత కాలంలో పూర్తి చేసి ఉభయ జిల్లాలను సస్యశ్యామలంగా మార్చగలమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.పాప్ఈ సమావేశంలో ప్రజా ప్రతినిధులు,ఉభయ జిల్లాల ఇంజనీరింగ్ ఇరిగేషన్ పోలీస్ ఫారెస్ట్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఖర్గే వ్యాఖ్యలపై బీజేపీ ఆగ్రహం - దిష్టిబొమ్మ దహనం.





**జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 22 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

భద్రాచలం కూనవరం రోడ్డులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ శ్రేణులు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై చేసిన అవమానకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ ఖర్గే దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి , ఇతర ప్రముఖులు మాట్లాడుతూ, తమిళనాడులో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఖర్గే ప్రధానమంత్రి నరేంద్ర మోదీని “ఉగ్రవాది”గా అభివర్ణించడం అత్యంత బాధాకరమని అన్నారు. దేశ ప్రజల విశ్వాసంతో ఎన్నికైన ప్రధానమంత్రిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ పార్టీ దిగజారిన రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు.అభివృద్ధి, జాతీయ భద్రత కోసం కృషి చేస్తున్న నాయకుడిని లక్ష్యంగా చేసుకుని ఇలాంటి వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ పార్టీ అసహనాన్ని, నిస్సహాయతను బయటపెడుతోందని అన్నారు. కాంగ్రెస్ వరుస ఓటములతో ఖర్గేకు మతి భ్రమించిందని తీవ్రంగా విమర్శించారు.తెలంగాణలో కూడా ముఖ్యమంత్రి కుటుంబ ఆధిపత్య అవినీతి పాలన, మంత్రుల, ఎంఎల్ఏల కమీషన్ల, స్వాముల అరాచకాల వలన ఇప్పటికే కాంగ్రెస్‌పై ప్రజలు నమ్మకం పూర్తిగా కోల్పోయారని, బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణలో కాంగ్రెస్ పాతాళానికి వెళ్ళే రోజు దగ్గరలోనే ఉందని హెచ్చరించారు. ప్రస్తుతం జరుగుతున్న రాష్ట్రాల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో లిబీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుంజా ధర్మారావు, పోడియం బాలరాజు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గుగులోతు బాలు నాయక్, పినపాక కన్వీనర్ పొన్నం బిక్షపతి, బూర్గంపాడు మండల ప్రెసిడెంట్ సాయి శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ మెంబర్ చుక్కపల్లి బాలాజీ, అశ్వాపురం మండల ప్రెసిడెంట్ సుధాకర్ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు ఐలయ్య, నిడదవోలు నాగబాబు, ములిశెట్టి రాంమోహన్ రావు, ఆవుల సుబ్బారావు, ఏనుగుల వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండలో ఆర్టీసీ సమ్మె ప్రభావం: ఎల్కతుర్తి బస్టాండ్లో ఉచిత బస్సు ప్రయాణం

**ఎల్కతుర్తి ఏప్రిల్ 22 (జనసముద్రం)**



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్లో బుధవారం ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. ఆర్టీసీ కార్మికుల సమ్మె నేపథ్యంలో సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో, ఒక ఆర్టీసీ బస్సులో ప్రయాణికులకు ఉచిత ప్రయాణం కల్పించడం విశేషంగా నిలిచింది.వివరాల్లోకి వెళితే, రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఆర్టీసీ కార్మికుల సమ్మె కారణంగా బస్సు సర్వీసులు పూర్తిస్థాయిలో నడవడం లేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తాత్కాలిక ఏర్పాట్లతో కొంతమంది డ్రైవర్లతో మాత్రమే బస్సులను నడిపిస్తోంది. అయితే అనుభవం లేని డ్రైవర్లతో బస్సులు నడపడం వల్ల ప్రయాణికులు భయాందోళనలకు గురవుతున్నట్లు వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇలాంటి పరిస్థితుల్లో ఎల్కతుర్తి బస్టాండ్లో నడిచిన ఒక ఆర్టీసీ బస్సులో డ్రైవర్ వినూత్న నిర్ణయం తీసుకున్నారు. కండక్టర్ లేకపోవడంతో, అలాగే మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు, ఆ బస్సులో ప్రయాణించే అందరికీ ఉచిత ప్రయాణం కల్పిస్తున్నట్లు ప్రకటించారు. టికెట్లు ఇవ్వకుండానే ప్రయాణించవచ్చని ఆయన స్పష్టం చేశారు.ఈ ప్రకటనతో ప్రయాణికులు ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురయ్యారు. అయితే పరిస్థితులను అర్థం చేసుకున్న వారు సంతోషంగా ఉచితంగా తమ గమ్యస్థానాలకు చేరుకున్నారు. పురుషులు, మహిళలు అనే తేడా లేకుండా అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారు.ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేని పక్షంలో ఇలాంటి పరిస్థితులు మరింత దిగజారే ప్రమాదం ఉందని ప్రయాణికులు, కార్మిక సంఘాలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాయి.

# ఎల్కతుర్తి మండలంలో వరి కొనుగోలు కేంద్రాల ప్రారంభం

- రైతులకు పూర్తి సౌకర్యాలు: ఏఎంసీ చైర్మన్ సంతాజి

**ఎల్కతుర్తి ఏప్రిల్ 22 (జనసముద్రం)**



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియకు ఊతమిస్తూ వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ సుకినే సంతాజి బుధవారం పలు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. దామెర చింతలపల్లి బౌవుపేట తిమ్మాపూర్ కేశవపూర్ దండేపల్లి సూరారం కోతుల నడుమ ఎల్కతుర్తి గ్రామాలలో ప్రభుత్వ అధికారులతో కలిసి కేంద్రాలను ప్రారంభించి రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని తాగునీరు ప్రాథమిక వైద్య సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అకాల వర్షాల సమయం కావున ధాన్యం తడవకుండా తార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు.ప్రతి కొనుగోలు కేంద్రంలో సరిపడ గన్ని సంచులు నిల్వ ఉంచి రైతులు తీసుకువచ్చే ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.రైతులు తమ ధాన్యాన్ని విక్రయించేందుకు ఇబ్బంది పడకుండా టోకెన్ వ్యవస్థను అమలు చేస్తూ క్రమబద్ధంగా కొనుగోళ్లు జరుగుతున్నాయని పేర్కొన్నారు.ఇక కేంద్రాల్లో తూకం యంత్రాలుతో పారదర్శకంగా తూకం వేయిస్తున్నామని తెలిపారు. ధాన్యం నాణ్యత తనిఖీ కోసం ప్రత్యేక సిబ్బందిని నియమించి రైతులకు సరైన ధర అందేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.కొనుగోలు చేసిన ధాన్యానికి చెల్లింపులు ఆలస్యం కాకుండా నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేసే విధానం అమలు చేస్తున్నామని తెలిపారు. రవాణా సౌకర్యం కోసం ట్రాక్టర్లు లారీలు ఏర్పాటు చేసి ధాన్యం తరలింపును వేగవంతం చేస్తున్నామని చెప్పారు.రైతులు ఈ కేంద్రాలను వినియోగించుకుని ప్రభుత్వ మద్దతు ధరకు తమ ధాన్యాన్ని విక్రయించుకోవాలని చైర్మన్ సంతాజి సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొక్కల స్రవంతి ఏడిఏ డి.ఆదిరెడ్డి ఏఈఓ రాజకుమార్ ఏవో పున్నం చందర్ తిరుపతి ఎంపీడీవో విజయ్ కుమార్ ఏపిఎం పి.కవిత మార్కెట్ డైరెక్టర్లు సుధాకర్ గౌడ్, గౌడిశాల రాజయ్య గౌడ్ బచ్చు బాబురావు సింగిల్ విండో మాజీ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిసిసి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి మాజీ మండల అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి వివిధ గ్రామల సర్పంచులు మునిగడప లావణ్య శేషు మంకని పద్మ చేరాలు బొంకూరి రజిత అంబాల రాజ్ కుమార్ బత్తిని రవీందర్ గౌడ్ ముప్పు మానస మహేందర్ శ్రీకాంత్ రెడ్డి భాష బోయిన లీల కొమరయ్య మాట్ల లింగయ్య గొల్లపెల్లి సంపత్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ బుల్లెపోగు రమేష్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ మాజీ అధ్యక్షులు హింగే శ్రీకాంత్ హుస్నాబాద్ అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ మండ సుమన్ గౌడ్ యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ఈర బీమ్ రాజ్ వివిధ గ్రామాల వార్డు సభ్యులు కొనుగోలు కేంద్ర నిర్వాహకులు రైతులు తదితరులు ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

# మండలంలో వడదెబ్బతో మునిగేల వెంకటేశ్వర్లు మృతి.

**జన సముద్రం న్యూస్ ,పినపాక నియోజకవర్గం ప్రతినిధి ,ఏప్రిల్ 22.**



వేసవి ఎండలు మండిపోతున్న నేపథ్యంలో వడదెబ్బ ప్రాణాలు బలితీసుకుంటున్న సంఘటన చోటుచేసుకుంది. పినపాక మండలం, పోతిరెడ్డిపల్లి గ్రామంలో మునిగల వెంకటేశ్వర్లు ప్రతిరోజు లాగే ఉదయం గేదెలను తీసుకొని గ్రామ సమీపంలోని గడ్డి మైదానానికి మేతకు తీసుకెళ్లడం జరిగింది. మధ్యాహ్నం సమయంలో ఎండ తీవ్రత పెరగడంతో అస్వస్థతకు గురైన తను తల తిరుగుతూ బలహీనతతో నీరసపడ్డాడు. గేదెలు మేపుకొని ఇంటికి వచ్చిన మునిగేలా వెంకటేశ్వర్లు వడదెబ్బతో మృతి చెందాడు.కుటుంబ సభ్యులు గమనించి సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.ఈ లోగా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.ఈ ఘటన గ్రామంలో విషాదాన్ని నింపింది. మృతుడి కుటుంబ సభ్యుల ఆవేదన హృదయ విదారకంగా మారింది.వడదెబ్బ కారణంగా మృతి చెందాడ ఇతర కారణాలు ఉన్నాయా అన్నది తెలియాల్సి ఉంది. ఈ ఘటనతో స్థానిక ప్రభుత్వ వైద్యాధికారులు ఎండలో ఎక్కువసేపు పనిచేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,తగినంత నీరు, మజ్జిగ వంటి ద్రవాలు తీసుకోవాలని,తలపై గుడ్డ లేదా టోపీ ధరించాలని మండల ప్రజలకు సూచించారు.

# గురిజాల గోపి నేతృత్వంలో మానవత్వం జయభేరి -- యాచకులకు అండగా సేవా కార్యక్రమం.

**జనసముద్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మణుగూరు, ఏప్రిల్ 22:**



మణుగూరు మండలంలో మానవత్వాన్ని మళ్లీ వెలుగులోకి తెచ్చే హృదయస్పర్శి సేవా కార్యక్రమం బుధవారం రేణుక చౌదరి క్యాంపు కార్యాలయంలో జరిగింది...వేరే ప్రాంతం నుంచి వచ్చిన యాచకులు నిరాధారంగా, దిక్కు తోచని స్థితిలో ఉండి సాయం కోరగా ...యాచకులకు అండగా నిలవడం ద్వారా స్థానిక నాయకులు ఆదర్శంగా నిలిచారు.ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గురిజాల గోపి ఆధ్వర్యంలో నిర్వహించారు.రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు కూడా ఈ సేవా కార్యక్రమంలో పాల్గొనివారికి కొత్త దుస్తులు పంపిణీ చేయడంతో పాటు తక్షణ అవసరాల కోసం ఆర్థిక సహాయం అందించారు.ఈ సహాయం అందుకున్న వారు భావోద్వేగానికి లోనై తమ కృతజ్ఞతలు వ్యక్తం చేశారు.సేవా కార్యక్రమం సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సమాజంలో ఉన్న పేదలను ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.ప్రభుత్వ పథకాలతో పాటు వ్యక్తిగతంగా కూడా సహాయం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం స్థానిక ప్రజల్లో మంచి స్పందనను రేకెత్తించింది.ఇలాంటి మంచి మనసులు ఉన్నంతకాలం మానవత్వం ఎప్పటికీ చనిపోదు” అని పలువురు అభిప్రాయపడ్డారు.ప్రస్తుత సమాజంలో స్వార్థం పెరుగుతున్న తరుణంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు అరుదుగా కనిపిస్తున్నాయని స్థానికులు అన్నారు.యువత ఈ కార్యక్రమం నుంచి స్ఫూర్తి పొందాలని సూచించారు.అవసరమైన వారికి అండగా నిలవడం నిజమైన సేవ అని స్పష్టం చేశారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.మణుగూరులో జరిగిన ఈ కార్యక్రమం మానవత్వానికి చిరస్మరణీయ ఉదాహరణగా నిలిచింది.సమాజంలో మార్పు తీసుకురావాలంటే ఇలాంటి చిన్నచిన్న ప్రయత్నాలే పెద్ద మార్గాన్ని చూపిస్తాయని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు.ఈ సంఘటనతో మణుగూరు ప్రాంతం మరోసారి సేవా స్ఫూర్తికి కేంద్రబిందువుగా మారింది.ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనం సరోజ,సభ్యులు ఎండి షబానా, కోరి శ్యామల, కన్నాపురం వసంత,రెడ్డిబోయిన రేణుక,కన్నాపురం శైలజ, బాడిష పార్వతి తదితరులు పాల్గొన్నారు...

# శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 23**



కూకట్పల్లి హైదర్‌నగర్ లోని సిర్లా పార్క్ ఫ్రైడ్‌లో వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం నాడు ఎమ్మెల్సీ శ్రీ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించిన శ్రీ మదలర్మేల్ మంగా, పద్మావతీ సమేత శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి చతుర్దశ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా జరిగిన శ్రీ స్వామి వారి శాంతి కల్యాణ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగింది.

ఈ పవిత్ర కార్యక్రమానికి నవీన్ కుమార్ ఆహ్వానం మేరకు మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ తో కలిసి రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి దివ్య దర్శనం చేసుకుని ఆశీస్సులు పొందారు.ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ధార్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని వారు తెలియజేశారు,కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు ఈ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు.

# శిథిలావస్థలో ఉన్న నీటి ట్యాంకు తొలగింపు

**వెల్దండ,ఏప్రిల్,23(జనసముద్రం న్యూస్)**



మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ముందు శిథిలావస్థలో ఉన్న నీటి ట్యాంకును తొలగింపు చేయాలని గ్రామ సర్పంచి మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ అభ్యర్థన మేరకు బుధవారం అధికారులు పరిశీలించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఊరి అవసరాల నిమిత్తం 40 ఏళ్ల క్రిందట నిర్మించిన నీటి ట్యాంకు శిథిలావస్థలోకి చేరి కూలిపోయే స్థితిలోకి వచ్చిందన్నారు.ఎమ్మెల్యే సహకారంతో పాత నీటి ట్యాంకు ను తొలగించి కొత్త ట్యాంకు నిర్మిస్తామనిన్నారు,ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి బస్నమోని శ్రీనివాస్,ఆర్ డబ్ల్యుఎస్ డిఇ సంధ్యారాణి,ఆర్ డబ్ల్యుఎస్ ఏఇ లలిత,వార్డు సభ్యులు ఎస్ శేఖర్,బాదేపల్లి రమేష్,కార్యదర్శి గిరి,మంగళగిరి శ్రీను,ఆర్ డబ్లుఅస్ సిబ్బంది రామకృష్ణ,శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# మహిళా బిల్లుకు కాంగ్రెస్ వ్యతిరేకం కాదు

- దక్షిణాది రాష్టాలను దెబ్బతీసే డి లిమిటేషన్కు మాత్రమే వ్యతిరేకం
- మహిళల అభివృద్ధి కై పాటుపడేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే
- కుల, మతాలతో రాజకీయం చేసే బీజేపి కాంగ్రెస్ పై కుట్ర చేస్తుంది..
- మహబూబాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 22**

మహబూబాబాద్ పట్టణ పరిధిలో డిసిసి కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మహిళా బిల్లుకు వ్యతిరేకం కాదని కేవలం దక్షిణాది రాష్ట్రాలను దెబ్బ తీసే డిలిమిటేషన్ బిల్లుకు మాత్రమే వ్యతిరేకమని మహబూబాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ అన్నారు.కాంగ్రెస్, మిత్రపక్షాలపై బురద చల్లేందుకు బీజేపీ ప్రభుత్వం మహిళా బిల్లు వీగిపోవడానికి కారణం



కాంగ్రెస్ పార్టీ అనడాన్ని బుధవారం స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తీవ్రంగా ఖండించారు. అంతే కాకుండా బిజెపి ఆధ్వర్యంలో మహిళా రిజర్వేషన్ బిల్లుతో పాటు డిలిమిటేషన్ బిల్లు ఒక డ్రామా ఆడారని అన్నారు.మహిళా రిజర్వేషన్ బిల్లు ఇప్పటికిప్పుడు తీసుకొచ్చి చేయడంలో బిజెపి ఆంతర్యం ఏమిటో చెప్పాలన్నారు. 2023 లోనే పెట్టిన మహిళా బిల్లు ప్రస్తుతం పాస్ కాదని తెలిసి కాంగ్రెస్ పార్టీనీ బాధనం చేసేందుకు బిజెపి ప్రభుత్వం కుట్రలు పన్నుతుందన్నారు. బిజెపి ఎన్నికలప్పుడే డ్రామా ఆడుతుందని అందులో భాగమే మహిళా బిల్లు డ్రామా అన్నారు.మహిళలపై ప్రేమ ఉంటే 248 పార్లమెంటు స్థానాల్లో 31 మంది మహిళలకు, 106 రాజ్యసభ స్థానాల్లో 18 మంది మహిళలకు మాత్రమే అవకాశం ఎందుకు ఇచ్చారని అన్నారు. మహిళ బిల్లు ఒక్కటే ప్రవేశపెడితే కాంగ్రెస్ మిత్రపక్షాలు తప్పకుండా మద్దతు ఇస్తుందన్నారు.మహిళా బిల్లు వీగిపోవడానికి ప్రధాన కారణం బిజెపి పార్టీ అని బిజెపి అంటేనే మనువాద, మహిళలకు వ్యతిరేకమైన పార్టీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాలు ఓ పెద్ద దుర్మార్గాన్ని అడ్డుకున్నాయని బిజెపి కులం మతం పేరుతో అధికారంలోకి వచ్చింది తప్ప మహిళలకు చేసింది ఏమి లేదన్నారు.మహిళలకు అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు. విద్యా హక్కు చట్టం తీసుకురావడంతో పాటు భూ సంస్కరణలు తెచ్చి రాజాభరణ రద్దు చేసిన చరిత్ర కాంగ్రెస్ దే అని అన్నారు. ఒక మహిళ ప్రధానిగా ఇందిరాగాంధీ, లోక్సభ స్పీకర్ గా, మహిళ యూపీఏ చైర్మన్గా మహిళలను చేసిన ఘనత అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు.దక్షిణ భారత రాష్ట్రాలకు అన్యాయం చేసే ప్రయత్నం బిజెపి ప్రభుత్వం చేసిందని మహిళా హక్కుల కోసం పోరాడుతున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని బిజెపి దుష్ప్రచారని ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. మహిళలపై బిజెపి పార్టీకి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న ప్రత్యేక పార్లమెంటు సమావేశాన్ని ఏర్పాటు చేసి కేవలం మహిళ బిల్లును మాత్రమే ప్రవేశపెడితే కాంగ్రెస్ మిత్ర పక్షాలు కచ్చితంగా మద్దతు ఇస్తాయని అన్నారు.మహిళ బిల్లు వీగిపోవడానికి కాంగ్రెస్ పార్టీ కారణమంటూ బిజెపి చేస్తున్న దుష్ప్రచారని ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఖండించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షురాలు వెంట మహబూబాబాద్ మండల పార్టీ అధ్యక్షులు మిట్టకంటి రాంరెడ్డి,ముడుపుగల్ సర్పంచ్ కొత్త హేమంత్ వీరితో పాటు మహబూబాబాద్ మండలాల వివిధ గ్రామాల సర్పంచులు,మహబూబాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ లు ,పట్టణ నాయకులు,మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

# జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ తో స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 23**

కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బుధవారం రోజున మున్సిపల్ కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ని స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ప్రధానంగా కూకట్పల్లి నియోజకవర్గంలో ఇటీవల కొన్ని ప్రాంతాల్లో రోడ్డు పక్కన వ్యాపారం చేసుకుంటూ.. జీవనం సాగిస్తున్న నిరుపేదలను సి యం సి వారు తొలగించడంతో వారు రోడ్డున పడ్డారు.. రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబాల పరిస్థితి దయనీయంగా ఉందని వారికి ప్రత్యామ్నాయంగా ఇతర ప్రదేశాలలో అవకాశం కల్పించి తదుపరి వారి ప్రస్తుత చిరు వ్యాపారాలు తొలగించాలని సూచించారు. ప్రత్యామ్నాయం చూపకుండా వారిని రోడ్డుపాలు చేస్తే మునిసిపల్ కార్యాలయం ఎదుట భారీ ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, ఈ విషయాన్ని ఇప్పటికే కమిషనర్ కి తెలియజేశామని వారు సానుకూలంగా స్పందించి తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. కూకట్పల్లి లాంటి రద్దీ ప్రాంతాల్లో గడిచిన 20-30 ఏళ్లుగా రోడ్డుపక్కన చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ పూలు



పళ్ళు వంటివి అమ్ముకుంటూ వచ్చిన ఆదాయంతో కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనం సాగిస్తున్నారని.. అటువంటివారిని అర్ధాంతరంగా రోడ్డుమీద పడేసి వారి జీవనోపాధికి గండి కొట్టడం దారుణమని.. మానవీయ కోణంలో ఆలోచించి తిరిగి వారికి వ్యాపారాలు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు... అదేవిధంగా కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. వర్షాకాలం ప్రారంభం అయ్యే లోపు నాలాల పూడికతీత పనులు, రోడ్ల నిర్మాణాల పనులు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మందాడి శ్రీనివాస్ రావు, తూము శ్రవణ్ కుమార్, అంబటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం గ్రామంలో అభివృద్ధి పరుగులు -- రూ.20 లక్షల సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

**మహేశ్వరం, ఏప్రిల్ 22: జనసముద్రం న్యూస్**

మహేశ్వరం గ్రామ పంచాయతీ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగుతున్నాయి. బుధవారం గ్రామంలోని 2వ వార్డులో శ్రీ కాకి జంగయ్య ఇంటి నుండి బహదూర్గూడెం సుధాకర్ ఇంటి వరకు రూ. 20 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ నవీన్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. ప్రతి వార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను ప్రాధాన్యతగా తీసుకుని దశలవారీగా పూర్తి చేస్తున్నామని చెప్పారు. వేసవి కాలంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుని ప్రతి వార్డులో మోటార్ పంప్ సెట్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు.గ్రామ ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. స్థానిక ఎమ్మెల్యే, మాజీ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్ర రెడ్డి సహకారంతో



మరిన్ని నిధులను సమకూర్చి గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జోరల రమేష్, కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్, పోతర్ల అంబయ్య యాదవ్, స్వర్ణగంటి ఆనందం, పోతర్ల సుదర్శన్ యాదవ్, ఎంఎ సమీర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జావిద్, అల్లే బిక్షపతి, పీఏసీఎస్ డైరెక్టర్లు పోల్కం బాలయ్య, కాడమోని ప్రభాకర్, వార్డు సభ్యులు టింగిరికారి బేబీ, పోల్కం సునీత, ఆవుల కాడికి కిష్టమ్మ, స్వర్ణగంటి సంజీవ్, ఆజం, కాడెమోని స్వాతి, సన్నీ, శాలిని, కాకి పరమేష్ తదితరులు పాల్గొన్నారు.గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తూ సర్పంచ్కు అభినందనలు తెలిపారు.

# ఘనంగా సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ 57వ ఆవిర్భావ దినోత్సవం.

- లెనిన్ జయంతి సందర్భంగా విప్లవ స్పూర్తితో మహబూబాబాద్లో సభ

**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 22**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో బుధవారం పార్టీ 57వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మార్క్సిస్టు మహోపాధ్యాయుడు లెనిన్ 156వ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి. సనప పొమ్మన్న జెండాను ఆవిష్కరించగా, ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోకన్నా విప్లవోద్యమ చరిత్రను విశదీకరించారు. ఆయన మాట్లాడుతూ 1870లో లెనిన్ జన్మదినం రోజున సిపిఐ (ఎం-ఎల్) పార్టీ స్థాపన భారత రాజకీయ చరిత్రలో కీలక మలుపుగా నిలిచిందన్నారు. తెలంగాణా సాయుధ పోరాటం అనంతరం నక్సల్బరీ ఉద్యమం ప్రజల్లో విప్లవ చైతన్యాన్ని రగిలించిందని పేర్కొన్నారు. భూమి, భుక్తి, విముక్తి కోసం సాగిన



పోరాటాలు సామాన్య ప్రజల జీవితాల్లో మార్పులకు దారితీశాయని వివరించారు. పగిడేరు ఘటనతో ప్రారంభమైన సాయుధ పోరాటం గోదావరి లోయలో ప్రతిఘటనా పోరాటాలుగా విస్తరించిందని, ఈ పోరాటాల ఫలితంగానే ఆదివాసీలు లక్షల ఎకరాల భూములను సాగు చేసుకునే హక్కును పొందారని తెలిపారు. అటవీ హక్కుల చట్టం, పేసా చట్టం వంటి నిర్ణయాలు ప్రజా ఉద్యమాల ఒత్తిడితోనే సాధ్యమయ్యాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, విద్య, వైద్యం వంటి మౌలిక వసతులు అభివృద్ధి చెందడంలో కూడా ఈ పోరాటాల పాత్ర ఉందని గుర్తుచేశారు. ఇటీవలి కాలంలో విప్లవోద్యమం కొంత వెనుకంజ వేసినప్పటికీ, రివిజనిజం, మితవాద ధోరణులు పెరగడం ప్రధాన సవాలుగా మారిందని ఆయన పేర్కొన్నారు. విప్లవ పంథాను వదిలి పార్లమెంటరీ విధానాలకు మళ్లే ధోరణిని తీవ్రంగా విమర్శించారు. ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం ద్వారానే సమాజంలో సమానత్వం సాధ్యమని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై విమర్శలు గుప్పించిన ఆయన, ఆదివాసీ ప్రాంతాల్లో సహజ వనరులను కార్పొరేట్లకు అప్పగించడం వల్ల స్థానిక ప్రజలు నష్టపోతున్నారని అన్నారు. ప్రజా ఉద్యమాలను అణచివేయడం, కార్యకర్తలను నిర్బంధించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు ప్రజలు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సభలో పాల్గొన్న నాయకులు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, విప్లవ పంథాను మరింత బలోపేతం చేయాలని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమం ముగింపులో "ప్రతిఘటనా పోరాటాలు వర్థిల్లాలి", "వ్యవసాయక విప్లవం వర్థిల్లాలి" దున్నేవాడికే భూమి కావాలని వంటి నినాదాలతో సభ ఉత్సాహంగా ముగిసింది.

ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి శారు కవిత, పిడిఎస్యు రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్, పి ఓ డబ్ల్యు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చందా అరుణ, పి ఓ డబ్ల్యు రాష్ట్ర నాయకులు భాగ్యలక్ష్మి, ఏఐకేఎంఎస్ నర్సిరెడ్డి, సట్ల యాకయ్య, వీరన్న, పి వై ఎల్ నాయకులు గుగులోతు గణేష్, భావన ఋషి, పిఓడబ్ల్యూ నాయకురాలు అనురాధ, రేఖ, శ్రీనివాస్, కసేనబోయి కొమరయ్య, బానోతు బాలు, గుడేల్ లక్ష్మి, గూడెల్ అప్పలమ్మ, మద్దునూరి కోమల, జన్ను శ్రావణి, డొనక సోమక్క, డొనక ఎల్లమ్మ, ముక్కలపల్లి వెంకన్న, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# లెనిన్ జీవితం ప్రపంచానికి స్ఫూర్తిదాయకం

- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు
- లెనిన్ గారి 156 వ జయంతి సందర్భంగా సిపిఐ ఆధ్వర్యంలో ఘన నివాళులు

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 22**

మహబూబాబాద్ పట్టణ పరిధిలో సిపిఐ ఆధ్వర్యంలో నేడు ప్రపంచ కార్మిక వర్గ విముక్తి నేత కామ్రేడ్ లెనిన్ గారి 156 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు పూలమాలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రపంచ కార్మిక వర్గ విముక్తి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానేత సామ్యవాద విప్లవ పితామహుడు లెనిన్ అన్నారు శ్రమజీవుల హక్కుల కోసం సమాన సమాజానిర్మానం కోసం లెనిన్ చూపిన



మార్గం నేటికీ మార్గదర్శకం అన్నారు ఆయన ఆశయాల సాధనకై నిరంతరం పోరాడుదాం అన్నారు లెనిన్ స్ఫూర్తితో మతోన్మాద బిజెపి కి వ్యతిరేకంగా శ్రమజీవులంతా ఏకమై ముందుకు పోవాలన్నారు ప్రపంచానికి ఎప్పటికీ దిక్సూచి లెనిన్ అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి అజయ్ సారధి రెడ్డి నన్ను సుధాకర్ రెడ్డి కట్టెబోయిన శ్రీనివాస్ మరియు నేతలు పెరుగు కుమార్ చింతకుంట్ల వెంకన్న మామిండ్ల సాంబలక్ష్మి వరిపల్లి వెంకన్న నెల్లూరు నాగేశ్వరరావు చొప్పరి శేఖర్ తండ సందీప్ జంపాల వెంకన్న పోలేపాక వెంకన్న మరియు ప్రజాపక్షం జిల్లా స్టాపర్ ప్రభాకర్ పాల్గొన్నారు

# కేసీఆర్ గారి నాయకత్వమే తెలంగాణ భవిష్యత్తుకు గ్యారంటీ!

- నలభై సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్నాం... కానీ మా సంకల్పం ఎప్పుడూ తగ్గలేదు! : వనమాలి
- నా చివరి కోరిక... మళ్లీ కేసీఆర్ గారిని ముఖ్యమంత్రిగా చూడడమే! -- మాజీ మంత్రి వనమా!

**జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 22 బ్యూరో చీఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

కేసీఆర్ గారి నాయకత్వమే తెలంగాణ భవిష్యత్తు... ఆయన మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయం : వనమా పేర్కొన్నారు.మాజీ మంత్రి వనమా గారి స్వగృహంలో కొత్తగూడెం నియోజకవర్గ -- పాల్వంచ పట్టణ మండల ముఖ్య కార్యకర్తలు నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.కెసిఆర్ గారి ఆదేశాల మేరకు పార్టీని





సంస్థాగతంగా మరింత బలోపేతం చేయడంపై స్పష్టమైన కార్యాచరణకు శ్రీకారం చుట్టారు. బూత్ స్థాయిలో బలమైన కమిటీల నిర్మాణమే రాబోయే విజయానికి పునాది అని ఈ సమావేశంలో వనమా స్పష్టం చేశారు.ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి కొత్తగూడెం నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి వనమా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాబోయేది మళ్లీ సీఎం గా కెసిఆర్ గారేనని, బీఆర్ఎస్ ప్రభుత్వమే తిరిగి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ గారి గెలుపును ఏ శక్తి కూడా ఆపలేదని, రాష్ట్ర ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని పేర్కొన్నారు.వనమా గారు భావోద్వేగంతో మాట్లాడుతూ:"నా చివరి కోరిక... మళ్లీ కేసీఆర్ గారిని ముఖ్యమంత్రిగా చూడడమే!" అని చెప్పడంతో ఉన్న కార్యకర్తల్లో నాయకుల్లో ఉత్సాహాన్ని నింపింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్, సీనియర్ జిల్లా టిఆర్ఎస్.నాయకులు కిలారు నాగేశ్వరరావు, కనగాల బాలకృష్ణ, మల్లెల రవిచంద్ర, పాల్వంచ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజుగౌడ్,కాంపెల్లి కనకేష్, పాల్వంచ మండల అధ్యక్షులు పూసల విశ్వనాథం, మల్లెల శ్రీరామ్మూర్తి, బీఆర్ఎస్ కార్పొరేటర్లు బత్తుల మధుచంద్, సింధూ తపస్వి, గుగులోత్ రాంబాబు,గోవాడ గుణచరిత్,పాల్వంచ పట్టణ దీ=ూ మహిళ అధ్యక్షురాలు బట్టు మంజుల, బీఆర్ఎస్ నాయకులు ఖూూ ఆర్కే, ముత్యాల ప్రవీణ్,దాసరి నాగేశ్వరరావు, మిరియాల అలివేలు,అల్లిసాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నాలా పొడవునా ఉన్న స్థానికులను ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 23**

కూకట్పల్లి మూసాపేట్ డివిజన్ బబ్బుగూడ ఏ జి ఐ గ్లాసు ఫ్యాక్టరీ నుంచి బబ్బుగూడ నాళాలోకి వేసిన పైప్ లైన్ పనుల పై స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే వెంటనే స్పందించి క్షేత్ర స్థాయిలో సంబంధిత అధికారులతో కలిసి పైప్ లైన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ సదరు పైప్ లైన్ ద్వారా కేవలం వర్షపు నీటిని మాత్రమే వదలాలని, పరిశ్రమకు సంబంధించిన ఎలాంటి రసాయన వ్యర్థాలు లేదా కలుషిత నీటిని వదిలి నాళా పొడువునా ఉన్న స్థానికులను ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదని బుధవారం రోజున హెచ్చరించారు.



ప్రజల సంక్షేమం,ఆరోగ్యమే తమకు ముఖ్యమని, అధికారులను తక్షణమే చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తిరుపతి, మోహన్ రెడ్డి,రాజేష్,మాజీద్ , జోసెఫ్ , శ్రీనివాస్,సత్యనారాయణ, రవీందర్ రెడ్డి,ధర్మయ్య,శివ, శ్రీకాంత్ ,తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞానానికి వారధి.. వినాశనానికి దారి కావద్దు: సాంకేతికతపై విద్యార్థులకు న్యాయ అవగాహన

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 22**

మహబూబాబాద్ జిల్లా లో

నేటి ఆధునిక యుగంలో విద్యార్థులు మారుతున్న ప్రపంచీకరణ మరియు సాంకేతిక విప్లవానికి అనుగుణంగా తమను తాము తీర్చిదిద్దుకోవాలని మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ మధ్యవర్తిత్వ న్యాయవాది వై. చెన్న మల్లా రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక చైతన్య టెక్నో స్కూల్లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో భాగంగా విద్యార్థులను ఉద్దేశించి వారు పలు కీలక సూచనలు చేశారు.? సాంకేతిక విద్య ఒక వరం, నేటి పోటీ ప్రపంచంలో సాంకేతిక విజ్ఞానాన్ని కలిగి ఉండటం విద్యార్థులకు లభించిన గొప్ప అవకాశం అని అన్నారు.చైతన్య టెక్నో స్కూల్ వంటి సంస్థల్లో చదువుతూ అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటున్న మీరు ఎంతో అదృష్టవంతులు అని కొనియాడారు .




సాంకేతికత ఎంతటి ప్రయోజనకరమో, దాన్ని తప్పుగా ఉపయోగిస్తే అంతటి ప్రమాదకరమని హెచ్చరించారు . సోషల్ మీడియా దుర్వినియోగం, సైబర్ నేరాలు మరియు అనవసరమైన వెబ్సైట్ల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు.ఒక చిన్న పొరపాటు మీ బంగారు భవిష్యత్తును మరియు చట్టపరమైన ఇబ్బందుల్లోకి నెట్టే అవకాశం ఉందని గుర్తుంచుకోవాలన్నారు. అనంతరం అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ వి. రాజ్ కృష్ణ మాట్లాడుతూ మొబైల్ ఫోన్లు మరియు కంప్యూటర్లను ఉపయోగించేటప్పుడు 'సైబర్ నేరాల ' పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు . ఇతరుల వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలించడం లేదా అసభ్యకరమైన సందేశాలు పంపడం చట్టరీత్యా నేరమని విద్యార్థులకు వివరించారు.ఉచిత న్యాయ సహాయం / సలహా కొరకు టోల్ ఫ్రీ నెంబర్ 15100 ను సంప్రదించవచ్చు అని తెలిపారు . తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ రూపొందించినటువంటి లఘు చిత్రాలను ప్రదర్శించారు.?ఈ కార్యక్రమంలో , పాఠశాల ప్రిన్సిపల్ భార్గవి , భోధన సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మణుగూరులో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం.

**జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 22.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని జిల్లా పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం పార్టీ కార్యకర్తల సందడిలో జరిగింది.కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి కార్యాలయాలు కీలకమని పేర్కొన్నారు. పార్టీ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ కార్యాలయం కేంద్రంగా పని చేస్తుందని, ప్రజలకు




అందుబాటులో ఉండేలా పార్టీ సేవలను మరింత విస్తరించేందుకు కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కొత్త కార్యాలయం ప్రారంభంతో పార్టీకి మరింత ఉత్సాహం వచ్చిందని నాయకులు అభిప్రాయపడ్డారు.

# పట్టణాల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తుంది

- ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పన్నులు చెల్లించాలి
- విద్యాశాఖలో పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి
- మున్సిపల్ కమిషనర్లు, విద్యాశాఖ, ఇంజనీరింగ్ విభాగం సిబ్బందితో సుదీర్ఘంగా సమావేశం నిర్వహించిన
- జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 22**



మహబూబాబాద్ జిల్లా లో పట్టణాలు , గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకొని అధిక నిధులు కేటాయించడం జరుగుతుందని, గ్రామాలు పట్టణాలలో ప్రజలు తమ యొక్క ఇంటి పన్ను నల్ల పన్ను బాధ్యతాయుతంగా చెల్లించి గ్రామాలు పట్టణాల అభివృద్ధికి సహకరించాలని, విద్యాశాఖలో పెండింగ్లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, మహబూబాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోతు జ్యోతి, కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్ బానోతు సునీత, వైస్ చైర్పర్సన్ అల్లం రమ, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత ఇంజనీరింగ్, హెల్త్, శానిటేషన్, విద్యాశాఖ సిబ్బందితో పెండింగ్ పనులు అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతోపాటు ప్రజల సహకారంతో పట్టణాల అభివృద్ధికి సహకరించాలని, ఇంటి పన్ను, నల్లా పన్ను, ట్రెడ్ లైసెన్స్, లే అవుట్ అనుమతుల ద్వారా నిధులు సేకరించాలని, పన్నుల వసూళ్లకు విస్తృత ప్రచారం కల్పించాలని, బల్క్ ఎస్ఎంఎస్ ల ద్వారా ప్రజలకు తెలియపరచాలని, సూచించారు. మున్సిపల్ పరిధిలో నిత్యం సానిటేషన్ నిర్వహిస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని దశలవారీగా సిబ్బందిని కేటాయించాలని, వారికి షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని, యూనిఫామ్స్ ఇతర సదుపాయాలు కల్పించాలని సూచించారు, బయోమెట్రిక్ విధానం ద్వారా హాజరు నమోదు చేయాలని తెలిపారు.ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని మిషన్ భగీరథ, మున్సిపల్ ద్వారా అందించే వాటర్ సప్లై నిత్యం గమనిస్తూ ఉండాలని, అవసరం ఉన్నచోట టాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని తెలిపారు. ఒక ప్రణాళిక ప్రకారం అన్ని విభాగాల సిబ్బంది పనిచేసి పట్టణాల అభివృద్ధికి కృషి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ స్థలాలలో అక్రమ నిర్మాణాలను అరికట్టాలని ఆదేశించారు, శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ వహించి అవసరం ఉన్నచోట ఆటోలు ట్రాక్టర్స్ ఇతర వాహనాల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని సూచించారు, కేసముద్రం నూతన మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపాలన్నారు, మహబూబాబాద్, కేసముద్రం మున్సిపల్ చైర్ చైర్పర్సన్లు పట్టణల అభివృద్ధి కోసం పలు సూచనలు సలహాలు అందించారు,అంతర్గత రోడ్ల నిర్మాణం అభివృద్ధి పనులు పార్కులు, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ వినియోగంలోకి తీసుకురావడం కోసం చర్యలు తీసుకోవాలన్నారు,ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు సమన్వయంతో కలిసి పనిచేసి పట్టణాలు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఆమె సూచించారు,విద్యాశాఖ లోని సుమారు (839) పాఠశాలలలో వివిధ అభివృద్ధి పనులు కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, టాయిలెట్స్, కాంపౌండ్ వాల్, త్రాగునీరు సరఫరా సిస్టం, మైనర్ రిపేర్, మన ఊరు మన బడి, అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా మంజూరు అయిన పనులు కొన్ని పెండింగ్లో ఉన్నందున అట్టి పనులను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత పంచాయతీరాజ్, రహదారులు భవనాల శాఖ, ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ విభాగం, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ సంస్థ, ఈ డబ్ల్యూ ఐ సి, అధికారులు ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి రాజేశ్వర్, కేసముద్రం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మహబూబాబాద్ ఇంచార్జీ కమిషనర్ ఉపేందర్, టిపిఓ సాయి రామ్, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, విద్యా శాఖ ఇంజినీరింగ్, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ లు, తదితరులు పాల్గొన్నారు.

# భూకాలుష్య నివారణతోనే మనుగడ,

- -టీజీ ఎఫ్ డీసీ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్
- -కాన్కూర్ లో ధరిత్రీ దినోత్సవం,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 22, 2026**




భూమి పై పెరిగి పోతున్న కాలుష్యాన్ని నివారిస్తేనే భవిష్యత్ లో మానవాళితో పాటు అన్ని జీవ రాశుల మనుగడ సాధించ గలుగుతాయని తెలంగాణా అటవీ అభివృద్ధి సంస్థ(టీజీ ఎఫ్ డీసీ) మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ కుమార్ అన్నారు. బుధవారం తెలంగాణా అటవీ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జైపూర్ మండలంలోని కాన్కూర్ నీలగిరి ప్లాంటేషన్ లో ధరిత్రీ దినోత్సవం పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా టీజీ ఎఫ్ డీసీ మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ ఆధ్వర్యంలో సిబ్బంది ప్లాంటేషన్ లో పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్, ఇతర వ్యర్థ పదార్థాలను తొలగించారు. మానవాళితో పాటు అన్ని జీవ రాశుల మనుగడ భూమి పై ఆధారపడిందని, అలాంటి భూమి కాలుష్యానికి గురి కాకుండా ప్రతీ ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కు పాటు పడాలన్నారు. చెట్లు విరివిగా నాటడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పర్యావరణానికి హాని కలిగించే అన్ని రకాల వాహనాలు, వస్తువుల వినియోగాన్ని తగ్గించడం అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో టీజీ ఎఫ్ డీసీ సిబ్బంది రాజేష్, శంకర్, సాయికిరణ్, సంజీవ్ లు పాల్గొన్నారు

# మార్క్సిజం-లెనినిజం-మావో ఆలోచనా విధానమే దేశ విముక్తి సిద్ధాంతం

- మండల వెంకన్న సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ
- రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 22**



మహబూబాబాద్ పట్టణ పరిధిలో మార్క్సిస్టు మహోపాధ్యాయుడు కామ్రేడ్ లెనిన్ జయంతిని పురస్కరించుకొని సిపిఐ(ఎంఎల్) ఆవిర్భావ దినోత్సవాన్ని మహబూబాబాద్ పట్టణంలోని సామ పూలక్క నగర్ విక్రమ్ నగర్ కాలనీ మాధవన్న నగర్ భట్టు అంజయ్య నగర్ కనకయ్య నగర్ ప్రగతి నగర్ పైలా వాసుదేవరావు నగర్ కాలనీల తో పాటు గుమ్ముడూరు లోని బట్టు అంజయ్య స్మారక భల భవనంపై సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జెండా ఆవిష్కరణనిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ మండల వెంకన్న మాట్లాడారు. భూమి, భక్తి, ఈదేశ విముక్తి కోసం 1969 లో రివిజనిస్టు నయా రివిజనిస్టులతో తగదింపులు చేసుకొని సిపిఐ(ఎంఎల్) ఆవిర్భవించిందన్నారు. ఆవిర్భవించిన నాటి నుండి నేటి వరకు సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో అనేక ప్రజా పోరాటాలు నిర్వహించామన్నారు. లక్షలాది ఎకరాల భూములను పేద ప్రజలకు, గిరిజనులకు పంచిపెట్టామన్నారు. అనేక గ్రామాలు నిర్మించామన్నారు. ప్రజలకు నిత్యం ఎదురయ్యే సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్మించామన్నారు. ప్రస్తుతం భారతదేశంలో మతోన్మాద ఫాసిస్టు భావజాలంతో బిజెపి ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ పని చేస్తున్నారన్నారు. రాజ్యాంగాన్ని మార్చివేసి మనువాద సిద్ధాంతాన్ని ముందుకు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మాట్లాడే వాళ్ళపై నిర్బంధం ప్రయోగించి అణచివేస్తున్నారన్నారు. దళితులు, ఆదివాసీలు, గిరిజనులు, మైనారిటీల పైన రోజురోజుకు దాడులు కొనసాగిస్తున్నారు. దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు, ధనిక వర్గాలకు, ప్రైవేటు శక్తులకు దోచిపెట్టే నిర్ణయాలు చేస్తున్నారన్నారు. దేశాన్ని తాకట్టు పెట్టి దేశ సంపదను లూటీ చేస్తున్నారన్నారు. మరోపక్క సామ్రాజ్యవాదం బుసలు కొడుతూ ప్రపంచ యుద్ధాలను ప్రేరేపిస్తున్నారన్నారు. మరోపక్క రాష్ట్రంలో దొంగలు పడి ప్రజల సంపదను యావత్ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారన్నారు. ఎన్నికల నాడు అనేక ఉచిత వాగ్దానాలు, హామీలు ఇచ్చి అవి నెరవేర్చలేని స్థితిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అధికార యంత్రాంగం ఉందన్నారు. ప్రభుత్వ భూములను కబ్జాలు చేయడమే పనిగా పెట్టుకుని దోపిడీని యధేచ్ఛగా కొనసాగిస్తున్నారు. దేశంలో, రాష్ట్రంలో దళారీ ప్రభుత్వాలు కొనసాగుతున్నాయన్నారు. ఈ దళారీ ప్రభుత్వాలను కూల్చివేయడానికి విప్లవకారులంతా ఐక్యం కావాలన్నారు. దేశంలో వర్గాలు లేని సమ సమాజాన్ని స్థాపించాలంటే నూతన ప్రజాస్వామిక విప్లవమే మార్గమని అన్నారు. దేశంలో ప్రజలందరూ స్వేచ్ఛా, సమానత్వంతో జీవించాలంటే మార్క్సిజం-లేనినిజం- మావో ఆలోచనా విధానంలో సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. బూర్జువాలకు, భూస్వాములకు, పెత్తందారులకు, పెట్టుబడుదారులకు, సామ్రాజ్యవాదులకు ఊడిగం చేసే దళారీ నిరంకుశ ప్రభుత్వాలను కూకటి వేళ్ళతో కూల్చివేయాలన్నారు. నూతన ప్రజాస్వామిక వ్యవస్థను నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్స్ హలవత్ లింగన్న గుజ్జ దేవేందర్ బట్టు చైతన్య పర్వత కోటేష్ ఎండి జబ్బార్ కుక్కమూడి యాకయ్య గుండెల కృష్ణ గుజ్జు కృష్ణవేణి సామ రజిత మంద మామిడి వెంకన్న నూకల మురళి పొన్నం రమ అల్లి ఏకాంబరం మునీత కల్పన జంపాల ఉపేందర్ ధర్మారపు ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్.22**



మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం పుల్లూరు గ్రామం లొ అంగన్వాడీ కేంద్రాలలొ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించారు. పోషణ్ అభియన్ లో భాగముగా తేది 09/04/2026 నుండి 23/04/2026 వరకు నిర్వహించిన పోషణ్ పక్వాడ అనే కార్యక్రమములో అంగన్వాడీ కేంద్రాల్లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సంక్షేమ అధికారిని సబిత హాజరై మాట్లాడుతూ గ్రామములోని ప్రజలందరూ మన అంగన్వాడీ కేంద్రాలు ఉపయోగించుకోవాలని 3 నుండి 6 సంవత్సరాల వరకు పిల్లలను తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని అన్నారు.అంగన్వాడీ కేంద్రాల్లో విద్య పూర్తి చేసుకున్న పిల్లలు ప్రైమరీ స్కూల్ కు వెళ్లడానికి సిద్ధంగా ఉన్న పిల్లలను సత్కరించారు.ఈ కార్యక్రమములో సీడీపీఓ లక్ష్మీ, సూపర్ వైజర్స్, శారద, సర్పంచ్ బాబూరావు, ఆరోగ్య సిబ్బంది, గర్భిణీలు, బాలింతలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# హెల్పింగ్ హాండ్స్ సేవలు అభినందనీయం : బిటిపిఎస్ సిఈ బిచ్చన్న.

**జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 22.**



సమాజ సేవలో ముందుండే "హెల్పింగ్ హాండ్స్" సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని సిఈ బిచ్చన్న పేర్కొన్నారు. హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాగులు పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన సంస్థ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు.హెల్పింగ్ హాండ్స్ వంటి సంస్థలు ముందుకు రావడం వల్ల అవసరమైన వారికి సమయానికి సహాయం అందుతోందని ఆయన పేర్కొన్నారు. యువత సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సమాజానికి తోడ్పాటు అందించాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో ఎంఈఓ నాగయ్య, సీతంపేట సర్పంచ్ శివశంకర్, బోటుగూడెం సర్పంచ్ నుప బాపనమ్మ, భూపాలపట్నం సర్పంచ్ స్వప్న, వివిధ గ్రామపంచాయతీలో ఉపసర్పంచులు, సెక్రటరీలు అశోక్, జ్యోతి, స్థానికులు నవీన్, సంపత్, బిటిపిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ ఉద్యోగులతో ప్రారంభమైన ఓటర్ మ్యాపింగ్ కార్యక్రమం

- మల్కాజిగిరిలో ఓటర్ వివరాల నవీకరణకు మూడు రోజుల ప్రత్యేక డ్రైవ్

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 22**






రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ ఐఏఎస్ ఆధ్వర్యంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2026 కార్యక్రమం తేదీలు 22, 23, 24 ఏప్రిల్ 2026 వరకు మూడు రోజుల పాటు ప్రత్యేకంగా నిర్వహించబడుతోంది. మల్కాజిగిరి నియోజకవర్గం-044 పరిధిలోని మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన ఉద్యోగులు, ప్రభుత్వ సిబ్బంది, పారిశుద్ధ్య, మలేరియా, హార్టికల్చర్, వెటర్నరీ తదితర విభాగాల ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యుల ఓటర్ వివరాలను సరిచేసి, ఒకే పోలింగ్ స్టేషన్ బూత్‌కు అనుసంధానం చేయడం మ్యాపింగ్ మరియు ఫ్రోజెన్ ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం.ఈ సందర్భంగా 22-04-2026 బుధవారం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు మల్కాజిగిరి జోనల్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. 2002 సంవత్సరానికి పైగా వయస్సు కలిగి ఓటు హక్కు ఉన్నవారు, ప్రస్తుతం 2025 ఓటర్ జాబితాలో నమోదు కాని వారు తమ పేర్లు నమోదు చేసుకోవడంతో పాటు కుటుంబ సభ్యుల వివరాలను కూడా సంబంధిత పోలింగ్ కేంద్రాలకు అనుసంధానం చేసుకునేలా చర్యలు చేపట్టారు.

ఈ కార్యక్రమంలో మాట్లాడిన జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ ఐఏఎస్ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సూచనల మేరకు ముందుగా ప్రభుత్వ ఉద్యోగులతో ఈ ప్రక్రియ ప్రారంభించామని తెలిపారు. మూడు రోజుల పాటు అన్ని విభాగాల ఉద్యోగులు విధిగా పాల్గొని తమ ఓటర్ వివరాలను సరిచేసుకోవాలని సూచించారు.

మరింతగా, రాబోయే రోజుల్లో కాలేజీలు, చౌక ధరల దుకాణాలు, ప్రభుత్వ మరియు ప్రైవేట్ సంస్థల వద్ద ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలందరికీ ఎస్ ఐ ఆర్ కార్యక్రమంపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ప్రతి ఓటరు తన ఓటు హక్కును వినియోగించుకోవడం అత్యంత ముఖ్యమని, నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తులో ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఏ ఈ ఆర్ ఓ శ్రీ దయానంద్, అధికారులు చింత శ్రీనివాస్, నిర్మల శ్రవణ్, సూపర్వైజర్లు, గురుభూషణ్, అబ్దుల్, మలేరియా మరియు పారిశుద్ధ్య సిబ్బంది, బి ఎల్ ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# చర్ల,దుమ్ముగూడెం మండలాలకు 23 బోర్లు మంజూరు

- బి ఆర్ ఎస్- ఎంపీ వద్దిరాజు నిధుల కేటాయింపు.

**జనసముద్రం న్యూస్ ఏప్రిల్, 22: బ్యూరో చీఫ్ ట్రిపుల్ టౌన్ భద్రాచలం.**



ఏజెన్సీ ప్రాంతాలైన చర్ల, దుమ్ముగూడెం మండలాల్లోని గిరిజన గూడెల్లో నీటి ఎద్దడి సమస్యకు బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పరిష్కారం చూపారు. తాగునీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న అక్కడి గిరిజనులకు చేతిపంపుల ద్వారా మంచినీటిని అందజేసేందుకు ఆయన ముందుకు వచ్చారు. స్థానిక బీఆర్ఎస్ నాయకులు చేసిన విజ్ఞప్తి మేరకు ఎంపీ రవిచంద్ర స్పందించి తన ఎంపీ ల్యాడ్స్ నిధులతో రెండు మండలాల్లో 23 మంచినీటి బోర్లు మంజూరు చేశారు. వీటిలో దుమ్ముగూడెం లో 15, చర్లలో 8 బోర్లు ఉన్నాయి. ఈ మేరకు బోర్ల నిర్మాణానికి అయ్యే రూ.35 లక్షలు విడుదల చేశారు. ఎండాకాలం తీవ్రత దృష్ట్యా సత్వరమే బోర్ల నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేయాలని ఆయన అధికారులను కోరారు. తాము అడిగిన వెంటనే బోర్లు మంజూరుతో పాటు నిధులు విడుదల చేసినందుకు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ నేతలు రావులపల్లి రాంప్రసాద్, మానె రామకృష్ణలు సంబంధితమండల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# వరి ధాన్యం కొనుగోలుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి,

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 22, 2026:**



వరి ధాన్యం కొనుగోలుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాములు, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా మార్కెటింగ్ అధికారి షహబుద్దీన్, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో వరి ధాన్యం కొనుగోలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిర్ణీత మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల సౌకర్యార్థం త్రాగునీరు, నీడ, మూత్రశాలలు, విద్యుత్, టేబుల్, కుర్చీలు, టార్పాలిన్లు, తూకం యంత్రాలు ఏర్పాటు చేయాలని, ప్రతి కొనుగోలు కేంద్రములో ఖచ్చితముగా ఎలక్ట్రానిక్ తూకం పరికరాలు, టార్పాలిన్లు, ప్యాడి క్లీనర్ అందుబాటులో ఉంచాలని తెలిపారు. జిల్లాలో కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం సరఫరా చేయాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు సమయంలో ఇతర కేంద్రాల నుండి తీసుకొన్న/పంపిన గోనె సంచుల వివరాలు జాగ్రతగా నమోదు చేసుకొని, ఆ వివరాలను రికాన్సిలేషన్ సమయములో సమర్పించాలని, ప్రతి రోజు కొనుగోలు కేంద్రాల వారీగా ధాన్యం కొనుగోలు సమాచారం, రైస్ మిల్లుకు పంపిన ధాన్యం వివరాలు అందించాలని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించేలా అవగాహన కల్పించాలని, పప్పు ధాన్యాలు, కూరగాయలు పండించేలా ప్రోత్సాహం అందించాలని తెలిపారు. వ్యవసాయ శాఖ, వ్యవసాయ విస్తరణ అధికారులు పంటల వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని, పరిధాన్యం కొనుగోలు, రైస్ మిల్లులకు తరలింపు సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా స్పష్టమైన వివరాల నమోదుతో ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధి తదితరులు పాల్గొన్నారు.

# BRS పార్టీలో పిల్లుట్ల రఘు ఎంట్రీ...



**జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 23 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం ఆర్సి రిపోర్టర్ అలవాల రవికుమార్**

పిల్లుట్ల రఘు ఈ నెల 26న బీఆర్ఎస్ పార్టీలో ఎంట్రీ అంశం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. హుజూర్ నగర్ నియోజక వర్గంలో పిల్లుట్ల రఘు స్థానికంగా మంచి పట్టు కలిగిన నాయకుడిగా గుర్తింపు పొందారని ఆయన చేరికతో నియోజకవర్గ స్థాయిలో బీఆర్ఎస్ పార్టీ బలపడే అవకాశం ఉందని క్యాడర్ ఉత్సాహంగా ఉంది.ముఖ్యంగా రాబోయే ఎన్నికల దృష్ట్యా ఈ మార్పు కీలకంగా పరిగణిస్తుందని ఈ పరిణామం స్థానిక రాజకీయ సమీకరణాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.అభివృద్ధి, పారదర్శకత, ప్రజా సంక్షేమం లక్ష్యంగా పనిచేసే బీఆర్ఎస్ తో కలిసి ముందుకు సాగుతానని పిల్లుట్ల రఘు తెలిపారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
గురువారం,ఏప్రిల్,23,2026

# బత్తుల మల్లేశ్వరరావు కుమార్తె పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జూలకంటి

**జనసముద్రం న్యూస్, మాచర్ల, ఏప్రిల్ 22:**



మాచర్ల పట్టణంలోని 31వ వార్డుకు చెందిన బత్తుల మల్లేశ్వరరావు కుమార్తె పుష్పాలంకరణ కార్యక్రమంలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొని ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ ఛైర్మన్ మరియు మాచర్ల పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావు, పట్టణ టీడీపీ సీనియర్ నాయకులు కజ్జం సైదయ్య పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని చెన్నకేశవ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఏప్రిల్ 22:**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ఆరోగ్యం కుదుటపడి త్వరగా కోలుకోవాలని, ఆయన కి శ్రీ లక్ష్మిచెన్నకేశవ స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని మాచర్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బూసా రామాంజనేయులు ఆధర్యంలో మాచర్ల పట్టణం లోని శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో పూజలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల జనసేన పార్టీ అధ్యక్షులు గంధం మల్లయ్య పలువురు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వడ్డెరపాలెంలో ప్రజల సమస్యలపై చర్యలు చేపట్టిన మున్సిపల్ కమీషనర్ :పాల్గొన్న కొమెర దుర్గారావు






**జనసముద్రం న్యూస్, మాచర్ల, ఏప్రిల్ 22:**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లోని వడ్డెర పాలెం (పాతూరు) వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యల పై మున్సిపల్ కమీషనర్ డి.వేణు బాబు చర్యలు చేపట్టారు. ఆయన వెంట మున్సిపల్ డిఇ, మున్సిపల్ ఏఈ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేనాని పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష...


# మండల అధ్యక్షుడు కాసంశెట్టి సుధీర్, జనసైనికులు




**జనసముద్రం న్యూస్,, ఏప్రిల్ 22:**

బుధవారం రోజున బెలుగుప్ప మండల కేంద్రంలోని శ్రీ వరసిద్ధి వినాయక దేవస్థానం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు, జనసేనాని పవన్ కళ్యాణ్ ఆరోగ్యం త్వరగా కుదుటపడాలని జనసేన ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కాసంశెట్టి సుధీర్, మండల ఉపాధ్యక్షులు జేన్నే మధు, నక్కలపల్లి మండల ప్రాథమికోన్నత పాఠశాల ఛైర్మన్ కమ్మర శేఖర్, నాయకులు రవి నాయక్, ఆంజనేయులు, కంబదురు కృష్ణ, తిప్పేస్వామి, నాని జనసైనికులు పాల్గొన్నారు. అనంతరం మండల అధ్యక్షులు కాసంశెట్టి సుధీర్ మాట్లాడుతూ జనసేనాని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆరోగ్య సమస్య కారణంగా ఆయనకు వైద్యులు శస్త్ర చికిత్స చేశారు. పది రోజుల పాటు ఆయనకు విశ్రాంతి అవసరమని చెప్పడంతో ఈరోజు వినాయక దేవాలయంలో పూజలు నిర్వహించారని, పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకుని అధికారిక కార్యక్రమాలలో పాల్గొనాలని, ఆంధ్ర రాష్ట్రాన్ని ప్రగతి పథం వైపు నడిపే నాయకుడు పవన్ కళ్యాణ్ అని జనసైనికులు కొనియాడారు. ప్రజల సంక్షేమం గురించి ఎల్లప్పుడూ ఆలోచించే వ్యక్తి ఆరోగ్యంతో ఉండాలని జనసైనికులు ఆకాంక్షించారు.

# ఒంటిమిట్ట సిఐగా బాధ్యతలు చేపట్టిన పి వెంకటేశ్వర్లు



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 22:**

ఒంటిమిట్ట సిఐగా పి వెంకటేశ్వర్లు బుధవారం బాధ్యతలు చేపట్టారు. కర్నూల్ రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ ఆదేశాల మేరకు జరిగిన బదిలీల్లో ఒంటిమిట్ట సిఐగా వెంకటేశ్వర్లు అన్నమయ్య జిల్లా నుండి ఇక్కడికి బదిలీ అయ్యారు.

ఈ సందర్భంగా విధులు చేపడుతూ రిజిస్టర్లో సంతకం చేసి రిపోర్ట్ చేసుకున్నారు. ఒంటిమిట్ట సర్కిల్ పరిధిలో అక్రమ ఇసుక రవాణా , గ్యాంబ్లింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై ఉక్కు పాదం మోపుతామని సీఐ పేర్కొన్నారు

# ట్రాక్టర్ బైకు డి విద్యార్థి మృతి.. మరో విద్యార్థికి గాయాలు

**నెల్లూరు, ఏప్రిల్ 22, జనసముద్రం జిల్లా ప్రతిని**



బుచ్చిరెడ్డిపాలెం పట్టణం ముంబై జాతీయ రహదారి ఫ్రజూ పెట్రోల్ బంకు వద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ట్రాక్టర్ బైక్ ఢీకొనడంతో బైక్ పై వెళుతున్న విద్యార్థి అక్కడక్కడికి మృతి చెందగా మరో విద్యార్థికి తీవ్ర గాయాలయ్యాయి. బుచ్చిరెడ్డిపాలెం కు చెందిన బత్తిన సుజిత్ కుమార్(16) అతని స్నేహితునితో కలిసి సంఘం మండలం అన్నారెడ్డి పాలెం బంధువుల ఇంటికి వెళుతుండగా బుచ్చి ముంబై జాతీయ రహదారి సమీపంలోని hp పెట్రోల్ బంకు వద్ద ట్రాక్టర్ను ఢీకొనడంతో ఘటన చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న బుచ్చి సర్కిల్ ఎం.ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు సబ్ ఇన్స్పెక్టర్ సంతోష్ రెడ్డి గాయపడిన క్షతగాత్రులని ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని 'మృత్యుంజయ' హోమం. నరసింహమూర్తి, అంజి బాబుల ఆధ్వర్యంలో శివాలయంలో విశేష పూజలు.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఏప్రిల్ 22 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ శస్త్రచికిత్స అనంతరం త్వరగా కోలుకొని, సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజా సేవలో నిమగ్నం కావాలని ఆకాంక్షిస్తూ బుధవారం కామవరపుకోట మండలం తాడిచెర్ల శివాలయంలో విశేష పూజలు నిర్వహించారు.

జనసేన పార్టీ మండల అధ్యక్షులు నరసింహమూర్తి, పట్టణ అధ్యక్షులు అంజి బాబు ఆధ్వర్యంలో ఈ మృత్యుంజయ హోమం శాస్త్రోక్తంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో శివునికి అభిషేకాలు నిర్వహించి, పవన్ కళ్యాణ్ ఆరోగ్య సిద్ధ్యర్థం పూర్ణాహుతి చేశారు. అనంతరం కూటమికి చెందిన పలువురు ముఖ్య నాయకులు పాల్గొని పవన్ కళ్యాణ్ పేరు మీద అర్చనలు చేయించారు. ఈ సందర్భంగా నరసింహమూర్తి మాట్లాడుతూ... పవన్ కళ్యాణ్ నాయకత్వం రాష్ట్రానికి ఎంతో అవసరమని, ఆయన త్వరలోనే కోలుకొని ధైర్యంగా జనంలోకి వస్తారని ధీమా వ్యక్తం చేశారు. శివుని అనుగ్రహంతో ఆయన



మృత్యుంజయ హోమం చేస్తున్న దాకారపు నరసింహమూర్తి.



ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని తాము ఈ హోమాన్ని సంకల్పించామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ద్వారకాతిరుమల మండల నాయకులు నియోజవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ, మండల ప్రధాన కార్యదర్శి మట్టమర్తి రూపేష్ కుమార్,గుండుగొలను కుంట సొసైటీ ఛైర్మన్ అద్దంకి రామచంద్రశేఖర్ , మండల యువ నాయకుడు మొగతడకల ఓం ప్రకాష్, తాడిచర్ల సర్పంచ్ పసుమర్తి పార్థసారథి,మండల జనసేన నాయకులు మొయ్య శివకుమార్, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు శేషుబాబు, మండల వాణిజ్య సెల్ అధ్యక్షులు మహంకాళి గంగాధరరావు , మండల ఉపాధ్యక్షులు చిలుకూరి ఫణి కుమార్ , ఉపాధ్యక్షులు గువ్వల మావుళ్ళు, క్లస్టర్ ఇంచార్జ్ గోరంట్ల చంద్రశేఖర్, వీర మహిళ మానుగోలు అరుణకుమారి, ద్వారకాతిరుమల జనసేన పార్టీ యువ నాయకులు కోపల్లి తులసి, జిత్తుగా శ్రీనివాస్, నాగబాబు, నారాయణస్వామి, సుధాకర్, పవన్, జానకిరామ్, రాజేష్, నాని, పండు, మద్ది, శివ, మధు పెద్ద సంఖ్యలో జనసైనికులు, తెలుగుదేశం కార్యకర్తలు ,కూటమి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# విధినిర్వహణలో అధికారి నిర్లక్ష్యం



- ఎక్కడైతే నాకేం, ఎవడైతే నాకేం నన్ను అడిగేది ఎవరు...?
- కార్యాలయంలోనే నిద్రపోయిన ఆర్డబ్ల్యూఎస్ సీనియర్ అసిస్టెంట్

**జన సముద్రం న్యూస్ ప్రతినిధి ఎమ్మిగనూరు ఏప్రిల్ 21**

ఎమ్మిగనూరు పట్టణ కేంద్రంలోని స్థానిక ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయంలో ప్రభుత్వ ఉద్యోగిగా ప్రజలకు సేవలందించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ ఆర్డబ్ల్యూఎస్ సీనియర్ అసిస్టెంట్ సురేష్ తన బాధ్యత రహిత్యానికి పరాకాష్ట చూపుతున్న ఘటన వెలుగులోకి వచ్చింది. కార్యాలయ పని సమయాల్లో అప్రమత్తంగా ఉండాల్సిన సమయంలో, ఆయన కార్యాలయంలోనే నిర్లక్ష్యంగా నిద్రపోతూ కనిపించడం తీవ్ర విమర్శలకు దారితీసింది. సీనియర్ అసిస్టెంట్ సురేష్ ను వివరణ కోరగా నాకు పంటి నొప్పి ఉన్నందువల్ల మాత్రలు వేసుకొని పడుకోమని డాక్టర్ సలహా ఇచ్చారని వెంటనే నేను మా డి ఈ నీ చరవాణిలో సంప్రదించగా మా డీ ఈ కూడా పడుకోమని చెప్పారని పొంతనలేని సమాధానాలు చెబుతున్నారు.. అయితే ఆరోగ్యం సరిగా లేనప్పుడు కార్యాలయానికి సెలవు పెట్టి విశ్రాంతి తీసుకోవాలని సదరు ఉద్యోగికి తెలియదా అని ప్రజలు వాపోతున్నారు. అలాగే ప్రజలు తమ సమస్యలు పరిష్కరించుకోవడానికి కార్యాలయానికి వస్తే సంబంధిత అధికారి ఇలా నిద్రపోతూ ఉండటం దారుణమని,ఇలా అధికారులు నిద్రపోతే తమపని చేసేది ఎవరు అని ప్రశ్నిస్తు, తమపని నిమిత్తం కార్యాలయానికి వచ్చిన ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ ఉద్యోగం అంటే జీతం తీసుకోవడమే, తప్ప బాధ్యతలు నిర్వర్తించకపోవడమేనా..? అంటూ మండిపడుతున్నారు. ఇలాంటి నిర్లక్ష్య వైఖరి కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వ వ్యవస్థ పై నమ్మకం దెబ్బతింటుందని పలువురు పేర్కొన్నారు. విధుల్లో అలసత్వం, నిర్లక్ష్యం ప్రదర్శించిన అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

ఈ ఘటనపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి బాధ్యునిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు..

# ప్రభుత్వ యంత్రాంగంలో ప్రతి ఒక్కరం ప్రజలకు జవాబుదారులమే: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- అంగులూరు గ్రామ సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే
- కనీస సమాచారం లేకుండా..... సచివాలయ రికార్డులు తనిఖీ చేసిన ఎమ్మెల్యే
- ప్రజల ఫిర్యాదులతో... సచివాలయ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే
- క్రమం తప్పకుండా గ్రామ వ్యవస్థల్లో తనిఖీలు ఉంటాయి...
- నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చర్యలు తప్పవు...

**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఏప్రిల్.22.**

ప్రభుత్వ యంత్రాంగంలో ఉన్న ప్రతి ఒక్కరం ప్రజలకు జవాబుదారులమేనని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు.తమ సమస్యలపై ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలపై నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ఆయన అన్నారు.

గుడ్లవల్లేరు మండలం అంగులూరు గ్రామ సచివాలయాన్ని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ



సిబ్బంది పనితీరును పరిశీలించిన ఎమ్మెల్యే, అక్కడికి సమస్యలతో వచ్చిన ప్రజలతో మాట్లాడారు. సమస్యలపై వచ్చిన ప్రజలతో బాధ్యతాయుతంగా మాట్లాడడంతో పాటుగా దరఖాస్తులను వెంటనేపరిష్కరించాలన్నారు. పలువురు సిబ్బంది నిర్లక్ష్యం గురించి...సమస్యలపై వచ్చిన ప్రజలు ప్రస్తావించడంతో... ఎమ్మెల్యే రాము ఆగ్రహం వ్యక్తం చేశారు. పెన్షన్లు, రేషన్ కార్డులు, సర్టిఫికెట్లు... ఏది ఆలస్యం కాకూడదనీ, ప్రజలతో మర్యాదగా మాట్లాడాలని, నిర్లక్ష్య పూర్తంగా వ్యవహరించే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ మనమందరంప్రజలకి బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు.**

ప్రభుత్వ యంత్రాంగంలో అందరం జీతాలు తీసుకునేది ప్రజల సొమ్ము నుంచేనని అందరం ప్రజలకి జవాబు దారులమేనని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షలు... .ప్రజల వద్దకే పాలన అందించడమేనని,అలాంటి సచివాలయ వ్యవస్థలో నిర్లక్ష్యానికి తావు లేదన్నారు.ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు కచ్చితంగా పనిచేయాలనీ స్పష్టం చేశారు. ప్రజల సమస్యలు మీ స్థాయిలో పరిష్కారం కాకుంటే, నేరుగా నా దృష్టికి తీసుకురావాలన్నారు. ఏ స్థాయికి వేలైనా సరే ప్రజల సమస్యలను పరిష్కరించడమే నా లక్ష్యంగా ముందుకు సాగుతానని ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు. ఈ తనిఖీలలో ఎమ్మెల్యే రాము వ్యక్తిగత సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు మంచి చేయడమే మా విధానం: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- గుడివాడ అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే
- అభివృద్ధిలో రాజకీయాలు ఉండవు...
- అక్టోబర్ కల్లా ప్రధాన రోడ్లవైపు... ఫ్లై ఓవర్ బ్రిడ్జి, సర్వీస్ రోడ్ల నిర్మాణ పనులు పూర్తి
- నిర్మాణం పూర్తయిన వైపు రాకపోకలకు అనుమతి....
- రూ.1.17 కోట్లతో పార్కు అభివృద్ధి పనులు...
- ఇరాన్ యుద్ధ ప్రభావంతో ఏర్పడిన తారు కొరతతో....ప్రధాన రోడ్ల పనులు ఆలస్యం

**ప్రజలందరికీ మంచి చేయడమే కూటమి ప్రభుత్వ విధానమని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు.అభివృద్ధిలో రాజకీయాలు ఉండవనీ ఆయన స్పష్టం చేశారు.**

**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం . ఏప్రిల్.22.**

గుడివాడ పట్టణంలో జరుగుతున్న కీలక అభివృద్ధి పనులను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము క్షేత్రస్థాయిలో బుధవారం పరిశీలించారు. ప్రధానంగా రైల్వే గేట్లపై ఫ్లైఓవర్ బ్రిడ్జి, మున్సిపల్ పార్క్ నిర్మాణ పనులు, రోడ్ల అభివృద్ధి పనుల ప్రోగ్రెస్‌ను అధికారులతో కలిసి సమీక్షించాను. అభివృద్ధి పనులకు ఆటంకాలు లేకుండా, పూర్తి నాణ్యతతో నిర్ణీత సమయానికల్లా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఎమ్మెల్యే రాము



ఆదేశించారు. సమస్యలు తలెత్తితే నా దృష్టికి తీసుకురావాలని అధికారులకు ఆయన సృష్టించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ... అన్ని అనుమతుల తర్వాత రైల్వే గేట్ల వద్ద ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు ప్రారంభమైనట్లు తెలిపారు. బ్రిడ్జి నిర్మాణ పనులు సమయానికి జరిగిన,గేట్ల వద్ద రైల్వే శాఖ సాంకేతిక విభాగాల అనుమతులు,

కారణంగానే ముందుకు సాగలేదన్నారు.అక్టోబర్ నాటికి మచిలీపట్నం , బైపాస్ రోడ్ల వైపు నిర్మాణ పనులు పూర్తవుతాయని వెల్లడించిన ఎమ్మెల్యే రాము అప్పటికల్లా సర్వీస్ రోడ్లను కూడా నిర్మిస్తామని, బ్రిడ్జి నిర్మాణం పూర్తయిన వైపు రాకపోకలకు అనుమతించే అవకాశం ఉంటుందని తెలిపారు. బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తయితే ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు.

వాకింగ్ ట్రాక్, చిల్డ్రన్ ప్లే ఏరియా, ఓపెన్ జిమ్, పచ్చదనం అన్నీ ఉండేలా చేసిన డిజైన్ తో రూ. 1.17 కోట్లతో పార్కుని అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే రాము తెలిపారు.

అభివృద్ధి పనులన్నీ పారదర్శకంగా, నాణ్యతతో జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి 15 రోజులకు ఒకసారి స్వయంగా అభివృద్ధి పనులు పరిశీలిస్తున్నామని, ప్రజలు కూడా తమ వంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

ఇరాన్ యుద్ధ ప్రభావంతో ఏర్పడిన తాను కొరత కారణంగా ఆర్డీవో కార్యాలయ, కార్ స్టాండ్ రోడ్ల నిర్మాణ పనులు కొంత ఆలస్యం అయ్యాయని, ఆ సమస్యను కూడా పరిష్కరించామని త్వరలో రోడ్ల పనులు ప్రారంభమవుతాయన్నారు.

ఎన్.హెచ్ డి.ఈ సత్యనారాయణ, ఏఈ శరత్ చంద్ర, గుడివాడ టిడిపి అధ్యక్షుడు పంద్రాజు సాంబయ్య, టిడిపి నాయకులు గోకవరపు సునీల్, యాక్కలి మణిదీప్ పలువురు అధికారులు, అభివృద్ధి పనుల పరిశీలనలో పాల్గొన్నారు.

## జనగణన పై విద్యార్థులకు వివిధ పోటీలు



ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 22:

2027 జనగణనపై అవగాహన మరియు చైతన్య కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల భాగస్వాములు గా చేయడానికి కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల కొరకు ఒంటిమిట్ట మండల పరిధిలోని అన్ని యాజమాన్య ఉన్నత పాఠశాలలో వివిధ రకాల పోటీలను గురువారం నిర్వహిస్తున్నట్లు ఒంటిమిట్ట మండల విద్యాశాఖ అధికారులు వీర శేఖర్, డాక్టర్ వల్లూరు బ్రహ్మయ్య తెలిపారు. క్విజ్ , ఎలక్షన్ , డ్రాయింగ్ , వ్యాసరచన పోటీలు జరుగుతాయన్నారు. నాలుగింటిలో మూడింటి ఎంచుకొని ప్రతి ఉన్నత పాఠశాలలో 6 నుంచి 10 తరగతుల విద్యార్థులకు ఏప్రిల్ 23 గురువారం ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు పోటీలు ఆ పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి పోటీలోనూ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను మెడల్స్ రూపంలో అందిచాల్సిందిగా జిల్లా సర్వోన్నతాధికారి ఆదేశించారు. వారి సూచనల మేరకు బహుమతులు అందించడం జరుగుతుందన్నారు. మండల పరిధిలోనే అన్ని యాజమాన్య ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొని బహుమతులను సాధించాలని వారు కోరారు.

## చింతలపూడి మున్సిపాలిటీకి అమృత్ 2.0 పథకం కింద 48 కోట్ల వ్యయంతో త్రాగునీటి వసతి



జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఏప్రిల్22

48 కోట్ల రూపాయల వ్యయంతో చింతలపూడి నగర పంచాయతీ పరిధిలో నివాసిత ప్రాంతాలకు అమృత్ 2.0 పథకం కింద త్రాగునీటి సదుపాయం కల్పించడానికి చర్యలు చేపట్టామని చింతలపూడి శాసనసభ్యులు రోషన్ కుమార్ పేర్కొన్నారు

బుధవారం సాయంత్రం ఆయన మున్సిపల్ శాఖ ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ శ్రీ ప్రభాకర్ రెడ్డి ఆ శాఖ చీఫ్ ఇంజనీర్ సుధాకర్ మరియు రాజమండ్రి సూపరింటెండెంట్ ఇంజనీర్ రత్నాకర్ రెడ్డి లతో తన ఛాంబర్ లో సమావేశం అయ్యారు.

రాష్ట్రస్థాయి ఇంజనీర్ల బృందం క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం శాసనసభ్యులను కలిసి పరిస్థితిని వివరించారు.

ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రజలకు త్వరితగతిన సురక్షితమైన నీటి సరఫరా కోసం అమృత్ ప్రాజెక్టు పనులను చేపట్టాలని కోరారు.

చింతలపూడి పట్టణంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళిక బద్ధంగా అన్ని ప్రాంతాలకు నీటి సరఫరా జరిగెవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు వీరి వెంట చింతలపూడి నగర పంచాయతీ కమిషనర్ రాంబాబు, మున్సిపల్ ఇంజనీర్లు పాల్గొన్నారు

## జూలకంటి దుర్గాంబ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన నవులూరి శివారెడ్డి





జనసముద్రంన్యూస్, మాచర్ల, ఏప్రిల్ 22:

మాచర్ల నియోజకవర్గ తొలి మహిళా ఎమ్మెల్యే గా ఎన్నికైన జూలకంటి దుర్గాంబ (మాజీ ఎమ్మెల్యే) పుట్టినరోజు సందర్భంగా మాజీ జయభారత్ నేషనల్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి ఆమెకు తన హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాచర్ల నియోజకవర్గంలో తొలి మహిళా ఎమ్మెల్యే గా ఎన్నికైన దుర్గాంబ తన పరిపాలనా కాలంలో జెర్రివాగు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నియోజకవర్గం లో కొన్ని వేల ఎకరాల వ్యవసాయ భూములకు సాగునీరు అందించారని, వెల్దుర్తి మండలం లోని మండాది గ్రామం నుండి యర్రబాలెం వరకు ఉన్న మెటల్ రోడ్ ని తారు రోడ్డుగా అభివృద్ధి చేశారని, అలాగే మాచర్ల నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారని అన్నారు. ఆమె ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నాను అని తెలిపారు.

## ఒంటిమిట్టలోపెట్రోలు డీజిల్ లేక వాహనదారుల ఇక్కట్లు

ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 22:

ఒంటిమిట్ట స్థానిక పెట్రోల్ బంక్ లో గతమూడు రోజులుగా పెట్రోల్ డీజిల్ లేకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇక్కట్లు గురవుతున్నారు. పచ్చిమాసియాలో యుద్ధం కారణంగా పెట్రోల్ డీజిల్ దిగుమతి కాకపోవడంతో స్థానిక పెట్రోల్ బంక్ లో పెట్రోల్ డీజిల్ సరఫరా నిలిచిపోయింది. పెట్రోల్ డీజిల్ ఎప్పుడు వస్తుందో తమకు తెలియదని పెట్రోల్ బంక్ యాజమాన్యం తెలుపుతోంది. ఆధునిక యుగంలో ద్విచక్ర వాహనాలు ఆటోలు పై ప్రజలు ఆధారపడి తమ గమ్యస్థానాలను చేరుకుంటున్నారు. అయితే పెట్రోల్ డీజిల్ కొరత కారణంగా తమ వాహనాలను మూల పడేయాల్సిందే అని ప్రజలు పాపోతున్నారు. కిలోమీటర్ సైతం నడవలేని పరిస్థితుల్లో ప్రజలు వాహనాలపై ఆధారపడి జీవిస్తున్నారు ఈ నేపథ్యంలో పెట్రోల్ డీజిల్ కొరత ప్రజలకు శాపంగా మారింది. ఇప్పటికైనా ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ కొరత లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## చిన్నారులకు విద్యపై ఆసక్తి పెంచాలి






జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 22 పుల్లలచెరువు.

మండల కేంద్రమైన పుల్లలచెరువులోని ఎస్సీ అంగన్వాడి కేంద్రంలో సెక్టార్ సూపర్వైజర్ కెవి సుబ్బమ్మ, ఐ టి సి ప్రధమ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఎన్ వెంకట్రావు ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎర్రగొండపాలెం ప్రాజెక్టు సిడిపిఓ హేమలత భాస్కర్ మాట్లాడుతూ మూడున్నర సంవత్సరాల వయసు గల పిల్లలను అంగన్వాడి విద్య నుండి, పాఠశాల విద్యకు సంసిద్ధులను చేయడం, స్కూల్ రెడినెస్ మేళ పాఠశాల సంసిద్ధం యొక్క ముఖ్య ఉద్దేశం. పిల్లలందరూ వారి యొక్క అభివృద్ధి స్థాయిలను మీలా స్టాల్స్ మీద తల్లులు వారి పిల్లలను తీసుకొని రిజిస్ట్రేషన్ స్టాల్ దగ్గర నమోదు చేయించుకొని అక్కడ నుండి శారీరక అభివృద్ధి, సామాజిక అభివృద్ధి భాషాభివృద్ధి, మేధావి వృద్ధి, గణిత అభివృద్ధి స్టాల్స్ వద్దకు వెళ్లి అక్కడ ఉన్నటువంటి కృత్యాలు అన్నిటిని పిల్లలతో చేయించుకోవడం ద్వారా వారి పిల్లలు ఏ అభివృద్ధిలో ముందంజలో ఉన్నారో, ఏ అభివృద్ధిలో వెనుకబడి ఉన్నారు అనేటువంటి విషయాలు తల్లులు తెలుసుకోవడం జరిగింది. వెనుకబడినటువంటి అంశాలలో పిల్లలను ముందు తీసుకురావడంలో భాగంగా ఇంటిదగ్గర తల్లులు చేయించాల్సిన కృత్యాలు పిల్లల అభివృద్ధిలో తల్లుల భాగస్వామ్యం విషయాల ను గురించి తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. అంగన్వాడిలో ప్రీ స్కూల్ పూర్తి చేసుకున్న వాళ్లందరికీ గ్రాడ్యుయేషన్ కార్యక్రమాన్ని నిర్వహించి ఐ సి డి ఎస్ సి డి పి ఓ హేమలత భాస్కర్ చేతుల మీదగా పిల్లలందరికీ సర్టిఫికెట్లు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్ సి డి పి ఓ హేమలత భాస్కర్, ఎంఈఓ ఎం జె ఇందిరా ప్రసాద్, ఐసిడిఎస్ సూపర్వైజర్ కెవి సుబ్బమ్మ, ఐ టి సి ప్రధమ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఎన్ వెంకట్రావు, ఉపాధ్యాయుడు వి కోటేశ్వరరావు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, తల్లులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఘనంగా లంకా భారతి పదవి విరమణ వీడ్కోలు

### సేవా భావానికి నిదర్శనం భారతి సహచరుల ప్రశంసలు, సత్కారం

ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్,ఏప్రిల్ 22:

ఒంటిమిట్టమండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా దీర్ఘకాలం విధులు నిర్వహించిన లంకా భారతి బుధవారం పదవి విరమణ సందర్భంగా పాఠశాల ఆవరణలో భావోద్వేగభరితంగా, ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని ఆమె సేవలను స్మరించుకుంటూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన కర్నూలు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తులసి మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యాసంస్థల్లో పనిచేసే సిబ్బంది సమర్పణ భావం వల్లే పాఠశాలలు అభివృద్ధి దిశగా పయనిస్తున్నాయని అన్నారు. లంకా భారతి తన విధుల పట్ల చూపిన క్రమశిక్షణ, నిబద్ధత ఇతరులకు ఆదర్శమని కొనియాడారు. ఆమె సేవలు పాఠశాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు.



ఆకేపాటి వేణుగోపాల్ రెడ్డి, లంకా రామిరెడ్డి మాట్లాడుతూ, ఉద్యోగ జీవితంలో కష్టపడి పనిచేయడం మాత్రమే కాదు, సహచరులతో స్నేహపూర్వకంగా మెలగడం కూడా ముఖ్యమని, ఆ రెండు లక్షణాలు లంకా భారతిలో సమృద్ధిగా ఉన్నాయని అన్నారు. ఎంఈఓలు వీరశేఖర్, వల్లూరు బ్రహ్మయ్యలు మాట్లాడుతూ, ఆమె విధుల్లో చూపిన నిజాయితీ, సమయపాలన, బాధ్యతాయుత వైఖరి ఇతరసిబ్బందికి ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి మాట్లాడుతూ, లంకా భారతి పాఠశాలలో పనిచేసిన కాలంలో కార్యాలయ నిర్వహణను సమర్థంగా నిర్వహించడమే కాకుండా, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అవసరమైన సహకారం అందించారని తెలిపారు. ఆమె సేవలు పాఠశాల చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాయని అన్నారు.

ఈ సందర్భంగా లంకా భారతి తన ఉద్యోగ జీవితాన్ని స్మరించుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. సహచరులు, అధికారులు అందించిన సహకారం వల్లే తన సేవా కాలం సాఫీగా సాగిందని పేర్కొంటూ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా పాఠశాల అభివృద్ధి కోసం తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.

కార్యక్రమం చివరగా ఉపాధ్యాయులు, సిబ్బంది కలిసి లంకా భారతిని శాలువాతో సత్కరించి, ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమం స్నేహపూర్వక, ఆత్మీయ వాతావరణంలో సాగింది.

## ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం తగదు ..!

### - రెంటచింతల ప్రజా దర్బార్ కార్యక్రమంలో జూలకంటి

జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 22

,ప్రజా సమస్యలపై అధికారులకు నిర్లక్ష్యం తగదు అని, జవాబుదారీతనం ఎంతో ముఖ్యమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచించారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఆయన పాల్గొని, ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు వారంలో ఒకరోజు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజాదర్బార్ నిర్వహిస్తామని ఆయన చెప్పారు. ఏ సమస్య ఉన్నా ముందుగా అధికారులు దృష్టికి తీసుకువెళ్లాలని, వారు స్పందించకపోతే ప్రజాదర్బార్ లో తనకు తెలియజేయాలని ప్రజలకు






ఆయన సూచించారు. ప్రజా సమస్యల మీద స్పందించిన అధికారులపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజాదర్బార్ కార్యక్రమంలో రెవెన్యూ, పింఛన్ల మంజూరు, భూ తగాదాలు, అధికారుల నిర్లక్ష్య వైఖరి వంటి వాటిపైన ఎమ్మెల్యేకు ఫిర్యాదులు అందాయి.

ఈకార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి అధికారులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంకమ్మ తల్లి తిరుణాల మహోత్సవంలో పాల్గొన్న సమన్వయకర్త డాక్టర్ గజ్జల

(జన సముద్రం )(నాయక్ )(రాజుపాలెం )

రాజుపాలెం మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న అంకమ్మ తల్లి తిరుణాల కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త

**డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి**

ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వేపూరి



శ్రీనివాసరావు జడ్పిటిసి దొంతి రెడ్డి సునీత శ్రీనివాస్ రెడ్డి వేల్పుల వెంకటేశ్వర్లుబండి కోటి నాగిరెడ్డి ,మర్రి సుబ్బారెడ్డి లాయర్ వెంకటేశ్వర్ రెడ్డి బత్తుల సాంబశివరావు , బత్తుల చిన్న గురవయ్య, బిట్రా రాజశేఖర్ బత్తుల శివయ్య, ఓర్చు ప్రసాద్ , బత్తుల చిన్న హనుమంతరావు చల్లా లక్ష్మీ కోటేశ్వరరావు చల్లా వీరయ్య పూన్నం శ్రీనివాసరావు, వసా పెద్దబ్బాయి వసా యలమంద నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ సమస్యల పరిష్కారంలో జాప్యం చేయవద్దు

### జిల్లా పరిషత్ సమావేశంలో మాట్లాడిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు

జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 22:

ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలోపల్నాడుకుసంబంధించి నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పలు కీలక సమస్యలను లేవనెత్తారు. నరసరావుపేట నియోజకవర్గంలోని పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆయన చూసించారు.

బుధవారం గుంటూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే.. వ్యవసాయం, నీటిపారుదల, విద్య, వైద్యం, ఉపాధి హామీ, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా (RWS), డ్వామా శాఖల్లో నెలకొన్న సమస్యలను ప్రస్తావించారు. ఆయా శాఖలు సక్రమంగా, జవాబుదారీతనంతో పనిచేయాలని అధికారులకు సూచించారు.

**తాగునీటి సమస్యపై ఆందోళన**

పల్నాడు జిల్లాలో తాగునీటి సమస్య తీవ్రంగా



ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జల్ జీవన్ మిషన్ కింద జిల్లాలోని 4.34 లక్షల గ్రామీణ గృహాలకు గాను కేవలం 1,53,564 ఇళ్లకు మాత్రమే ట్యాప్ కనెక్షన్లు ఉన్నాయని తెలిపారు. ఇది మొత్తం లక్ష్యంలో 35.55 % మాత్రమేనని, మిగిలిన 2.81 లక్షల ఇళ్లకు వెంటనే నీటి సరఫరా కల్పించాలని డిమాండ్ చేశారు. దీనికోసం రూ.1,200 కోట్లతో చేపట్టిన పల్నాడు వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని సూచించారు.

**పిడుగురాళ్ల మెడికల్ కళాశాలపై హర్షం**

పిడుగురాళ్ల నియోజకవర్గంలో నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాలను ఎమ్మెల్యే స్వాగతించారు. 2026-27 విద్యా సంవత్సరం నుంచి 100 ఎంబీబీఎస్ సీట్లతో తరగతులు ప్రారంభం కానుండటం జిల్లా వైద్య రంగానికి మైలురాయి అని వ్యాఖ్యానించారు.

నరసరావుపేట నియోజకవర్గ అభివృద్ధి కోసం అన్ని శాఖల్లో పెండింగ్ పనులు వేగంగా పూర్తి కావాలి. అధికారులు జవాబుదారీగా వ్యవహరించి ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించాలని డాక్టర్ అరవింద బాబు స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్, జడ్పీ సీఈవో సహా వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే లేవనెత్తిన అంశాలపై వ్రాతపూర్వక నివేదికలు సమర్పించి, నిర్ణీత గడువులోగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

## అంకమ్మ తల్లి తిరుణాలలో ఆయుష్ వైద్య శిబిరం విశేష స్పందన

### డాక్టర్ ఆర్ శ్రీనివాస్ (రాజుపాలెం)

( జన సముద్రం )(నాయక్ ) :

మండలం అంకమ్మ తల్లి తిరుణాలలో పై అధికారుల ఎం శేఖర్ రాజు ప్రాంతీయ ఉపాసంచాలకులు గారి ఆదేశానుసారం డాక్టర్ ఆర్ శ్రీనివాస్ డాక్టర్ కాంచన డాక్టర్ స్వర్ణలత గార్ల ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధుల పైన ఆరోగ్యం పైన అవగాహన సదస్సు మరియు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరోగ్యం పైన అందరూ అవగాహన కలిగి ఉండాలని వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత వాటి ప్రాముఖ్యత గురించి తెలియపరచి వేసవి కాలంలో వృద్ధులు గర్భిణీ స్త్రీలు పిల్లలు వడదెబ్బ, నీరసం నుంచి తప్పించుకోవడానికి ప్రతిరోజూ 3-4లీటర్ల నీరు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ, పండ్ల రసాలు తీసుకోవాలి. ఎండలో వెళ్లేటప్పుడు రుమాలు చున్నీ టోపీ గొడుగు కాటన్ దుస్తులు,




సన్‌స్క్రీన్ లోషన్ వాడాలి, ఉదయము 10-5 సాయంత్రం గంటల మధ్య బయటకు వెళ్లకపోవడం ఉత్తమం. పుచ్చకాయ, దోసకాయ వంటి నీటి శాతం ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం ద్వారా శరీరాన్ని చల్లగా ఉంచుకోవచ్చు. అని తెలియపరచి అక్కడికి వచ్చిన భక్తులకు దీర్ఘకాలిక వ్యాధులకు తరు వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ముఖ్య అతిథులుగా తోట నరసయ్య మండల అధ్యక్షులు హాజరై మందుల పంపిణీ చేసినారు సుమారుగా 363 మంది మందికి ఆయుష్ మందులను అందించినట్టు డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు వడదెబ్బ నివారణ పోస్టర్ విడుదల చేసి గ్రామస్తులకు అందజేసినారు ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ జీవన్ గారు ఎంఎల్ హెచ్పి . ఏఎన్ఎం మరియు ఆశలు ఆయుష్ సిబ్బంది లక్ష్మీనారాయణ వెంకటరామయ్య కోటేశ్వరమ్మ హనుమంతరావు నాయక్ వెంకటరమణ లక్ష్మీనారాయణ కాంపౌండర్ ఆయుష్ సిబ్బంది మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# పురందేశ్వరి నాయకత్వం రాష్ట్రానికి ఆదర్శం: ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**ఏప్రిల్ 22 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి జన్మదినం సందర్భంగా గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు,రాజమండ్రి పార్లమెంట్ అధ్యక్షులు , రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి ఆమెకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.
బుధవారం రాజమండ్రిలోని పురందేశ్వరి స్వగృహానికి వెళ్లిన ఎమ్మెల్యే, రూడా చైర్మన్ ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి, హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేయించి సత్కరించారు.
అనంతరం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు



మాట్లాడుతూ.. "పురందేశ్వరి నాయకత్వం రాష్ట్ర రాజకీయాలకు ఆదర్శప్రాయం. ప్రజా సమస్యల పట్ల ఆమెకు ఉన్న నిబద్ధత, పార్లమెంట్ సభ్యురాలిగా ఆమె చేస్తున్న కృషి అభినందనీయం. ఆమె నాయకత్వంలో రాజమండ్రి పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గాల్లో ప్రజాసేవ మరియు అభివృద్ధి పనులు మరింత వేగంగా ముందుకు సాగుతాయని ఆశిస్తున్నాను. ఆమెనిండునూరేళ్లాఆయురారోగ్యాలతో , సుఖశాంతులతో కొనసాగాలని, భగవంతుడు ఆమెకు మరిన్ని ఉన్నత పదవులను, శక్తిని ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ యద్దనపూడి బ్రహ్మ రాజు, ద్వారకాతిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు, దేవరపల్లి సొసైటీ చైర్మన్ రాము, గోపాలపురం నియోజకవర్గ నాయకులు పసుమర్తి రతీష్ పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వీరంతా ఎంపీకి అభినందనలు తెలిపి, ఆమె నాయకత్వం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# మర్రిపాలెం మహిళా డిగ్రీ కళాశాలలో యాంటీ డ్రగ్ అవేర్‌నెస్ కార్యక్రమం.

**జిల్లాఇంచార్జి జనసముద్రం న్యూస్.ఏప్రిల్ తేది 22**

అల్లూరి జిల్లా, కొయ్యూరు మండలం మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో యాంటీ డ్రగ్ అవేర్‌నెస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సుధ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ వినియోగం వల్ల కుటుంబాలు విచ్ఛిన్నమవుతాయని, వ్యక్తిగత జీవితాలు నాశనం అవుతాయని హెచ్చరించారు.
ఈగల్ క్లబ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎం. శ్రీవిద్య మాట్లాడుతూ గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. డ్రగ్స్‌కు అలవాటు పడితే భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని వివరించారు.

**కళాశాలలో ఘనంగా ధరిత్రి దినోత్సవం నిర్వహణ.**



ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, మర్రిపాలెం లో బుధవారం ప్రపంచ ధరిత్రి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వృక్షశాస్త్ర విభాగం మరియు రసాయన శాస్త్ర విభాగం సంయుక్తంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్‌కె. సుధ విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ మనిషికి మరియు పుడమితల్లికి మధ్య అవినాభావ సంబంధం ఉందని పేర్కొన్నారు. ధరిత్రి దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను వివరించి, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను గుర్తించాలన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి.కె.టి మహాలక్ష్మి మాట్లాడుతూ, ప్లాస్టిక్ అనే భూతాన్ని పుడమితల్లి నుంచి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. కాలుష్యరహిత పర్యావరణాన్ని భవిష్యత్ తరాలకు అందించడం మనందరి బాధ్యత అని అన్నారు. కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు ప్రసంగించి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వికేటి మహాలక్ష్మి, అధ్యాపకులు డాక్టర్ బి. కృష్ణ, డాక్టర్ డి. రాజుబాబు, డాక్టర్ డి. శ్రీనివాసరావు, ఎస్. వెంకటరమణ, ఎల్. రమణమ్మ, బి. శేఖర్ మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆరోగ్యం కుదుటపడాలని కోరుతూ చింతలపూడి ఏఎంసి మార్కెట్ చైర్మన్ చీదరాల. దుర్గ పార్వతి మధుబాబ ఆధ్వర్యంలో

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఏప్రిల్ 22**

ఆంధ్ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని చింతలపూడి పట్టణంలోని అయ్యప్ప స్వామి గుడి నందు ప్రత్యేక పూజలు
కోట్ల గుండెల చప్పుడు ఏ స్వార్థం పెరగని నిస్వార్థ అగ్ని కణం బడుగు బలహీన వర్గాల ఆశేకరణ మన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పదవుల కోసం కాకుండా ప్రజల కోసం పరితపించే ఆ ప్రాణదాత రాష్ట్ర ప్రగతి కోసం అహర్నిశ్రమిస్తున్న కర్మయోగి సంపూర్ణ తో ఆయురారోగ్య ఆరోగ్యాలతో త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ....
చింతలపూడి నియోజకవర్గ చింతలపూడి మండలం జనసేన పార్టీ ఆధ్వర్యంలో చింతలపూడి మార్కెట్ యార్డ్ చైర్మన్ చీదరాల దుర్గాపార్వతిమధుబాబు ఆధ్వర్యంలో చింతలపూడి అయ్యప్ప స్వామి గుడి వద్ద అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు అర్చనలు



నిర్వహించడం జరిగింది...
ఆ మహా నాయకుడు మునుపటి కంటే వందరెట్ల ఉత్సాహంతో నూతన ఉత్సాహంతో తిరిగి ప్రజాసేవలో సింహం లాగా అడుగు పెట్టాలని ఆయన ఆశయ సాధనలో ఎలాంటి ఆటంకాలు రాకూడదని అయ్యప్ప స్వామిని మనస్ఫూర్తిగా వేడుకున్నారు..
ఈరోజు చింతలపూడి మండల జనసేన పార్టీ నాయకులు అందరూ పూజా కార్యక్రమంలో పాల్గొని పవన్ కళ్యాణ్ మనబడి కంటే మరింత ఉత్సాహంతో ప్రజాశత్రువుల ముందుకు వెళ్లాలని చెప్పేసి భక్తిశ్రద్ధలతో జనసేన పార్టీ నాయకులు జన సైనికులు వీర మహిళలు పాల్గొన్నారు అయ్యప్ప స్వామి వారి దీవెనలు పవన్ కళ్యాణ్ మీద ఉండాలని చెప్పి ఆయనకి ధైర్యాన్ని ఇవ్వాలని జనసేన పార్టీ నాయకులు అందరూ కోల్పోవడం జరిగింది...
ఈ కార్యక్రమంలో చింతలపూడి మండలం అధ్యక్షులు చీదరాల మధుబాబు పోతులూరి సొసైటీ చైర్మన్ సీతాల గాంధీ చిత్రపూడి సొసైటీ డైరెక్టర్ చిక్కాల శ్రీను చింతలపూడి మండల మరియు పట్టణ జనసేన పార్టీ నాయకులు లింగపాలెం మండల జనసేన పార్టీ నాయకులు పాల్గొని అయ్యప్ప స్వామి వారికి పూజలు నిర్వహించడం జరిగింది....

# కాటవరం పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవం

**తూర్పుగోదావరి/ సీతానగరం/**
**ఏప్రియల్ 22/ జనసముద్రం న్యూస్ :**

స్థానిక సీతానగరం మండలంలోని కాటవరం గ్రామం నందు గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ప్రధానోపాధ్యాయులు పి. లక్ష్మణరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.
ఈ సందర్భంగా గ్రామ పెద్దలు చిట్టూరి రంగారావు, కాట్రగడ్డ సత్యనారాయణ, జాస్తి రాజారావు, అల్లంరాజు పాపారావు, చిట్టూరి రమేష్ మరియు ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులకు




భోజనాన్ని ఏర్పాటు చేశారు. అలాగే చిట్టూరి రమేష్ సౌజన్యంతో విద్యార్థులకు టీ-షర్టులు పంపిణీ చేయగా, 'ఎర్త్ డే' సందేశంతో గ్రామంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గూడపాటి సురేష్ విద్యార్థులను ఉద్దేశించి



ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్య శ్రీనివాస్, సంగీత, రమ, శ్రీదేవి, సత్తిబాబు, హిమజ, రామకృష్ణ, ప్రశాంతి, పి.డి కుమారి, తులసి తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని 101 కొబ్బరికాయల మొక్కు ఆలయాల్లో ప్రత్యేక పూజలు, చర్చిలో ప్రార్థనలు నిర్వహించిన జనసేన శ్రేణులు.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**ఏప్రిల్ 22 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ శస్త్రచికిత్స అనంతరం త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ నల్లజర్ల మండలం చీపురుగూడెం గ్రామంలో బుధవారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. పవన్ కళ్యాణ్ ఆరోగ్యం నిలకడగా ఉండాలని, ఆయన పునః ప్రజాసేవలోకి రావాలని పార్టీ శ్రేణులు భగవంతుడిని వేడుకున్నాయి. గ్రామ జనసేన కమిటీ ఆధ్వర్యంలో స్థానిక శ్రీశ్రీశ్రీ తుమాలమ్మ తల్లి దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ పేరున 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం గ్రామంలోని చర్చిలో పాస్టర్ విజయ్ బాబు ఆధ్వర్యంలో క్రైస్తవ సంప్రదాయం ప్రకారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, ఆయన ఆరోగ్యంగా తిరిగి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న



గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణరాజు మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ గారు రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే అత్యంత నిజాయితీ కలిగిన నాయకుడని, ప్రజా శ్రేయస్సు కోసం నిత్యం తపించే వ్యక్తి అని కొనియాడారు. ఆయన త్వరగా కోలుకుని మళ్ళీ ప్రజల మధ్యకు రావాలని రాష్ట్రవ్యాప్తంగా అభిమానులు, ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు.
ఈ కార్యక్రమంలో చీపురుగూడెం జనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు గుండాబత్తుల వరుణ్ కుమార్, తిమ్మన్న పాలెం జనసేన ఉపాధ్యక్షులు దూళిపాళ్ళ దుర్గాప్రసాద్,




మండల కార్యదర్శి కొత్తపల్లి హరిబాబు, సీనియర్ నాయకులు తలంశెట్టి శ్రీనివాస్, తలంశెట్టి శివప్రసాద్, చెల్లు సీతయ్య, కోటారి అనిరుద్ తలంశెట్టి సీతయ్య, రామకృష్ణ, గూడెపు దుర్గారావు, శివాజీ, పలగాని శంకర్, గంగారావు, బట్రాజు అనిల్, గ్రామ అధ్యక్షులు గుడిసే పోసి వెంకటరత్నం, ఉపాధ్యక్షులు పల్లంట్ల పాండు, ప్రధాన కార్యదర్శి అయినాల నరసింహమూర్తి, దేవరపల్లి నాయకులు దుగ్గిన లీలా గంగాధర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ మండల అధ్యక్షులుగా నేడు పోలవరపు ప్రమాణ స్వీకారం



**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఏప్రిల్.22.**

తెలుగుదేశం పార్టీ గుడ్లవల్లేరు మండల అధ్యక్షులుగా పోలవరపు వెంకట్రావు గురువారం సాయంత్రం 6గంటలకు కొసరాజు వారి రైస్ మిల్లు వేదికగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. పార్టీ మండల ఉపాధ్యక్షుడిగా పెన్నేరు రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శిగా చిట్టిబొమ్మ వీర్రాజుతో పాటు సభ్యులు పలువురు ప్రమాణ స్వీకారం చేస్తారు. ఈ ప్రమాణ స్వీకారం మహోత్సవానికి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి గురుమూర్తి, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొననున్నారు.

# పేద మహిళలకు ఆర్థిక పరిపుష్టి కలిగించాలి. ఆర్ అండ్ ఎల్ ఇంజినీరింగ్ సంస్థ అధినేత సత్యనారాయణ

**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఏప్రిల్.22.**

సమాజంలో పేద మహిళలు తమ కాళ్లపై తాము నిలబడే విధంగా ఆర్థిక పరిపుష్టిని కలిగించేందుకు ఉన్నత వర్గాల వారు సహకారం అందించాలని ఆర్ అండ్ ఎల్ ఇంజినీరింగ్ సంస్థ అధినేత దాసి సత్యనారాయణ కోరారు. మండలంలోని పసుభొట్లపాలెంలో పలువురు మహిళలకు సత్యనారాయణ ఆర్థికసాయంతో కుట్టు మిషన్లను అందించారు. తమకు చేయూతను అందించిన సత్యనారాయణ మరింత ఉన్నత శిఖరాలకు చేరాలని మహిళలు కోరారు.



# భూకబ్జాలపై తక్షణ చర్యలు తీసుకోండి: డా. మహబూబ్ వలి



**మార్కాపురం, ఏప్రిల్ 22 (జనసముద్రం న్యూస్)**

మార్కాపురం పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లో పెరుగుతున్న భూకబ్జాలను అరికట్టేందుకు ప్రభుత్వం, అధికారులు వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం ఛైర్మన్ డా. షేక్ మహబూబ్ వలి డిమాండ్ చేశారు.
ఆయన మాట్లాడుతూ, జిల్లా కేంద్రంగా మారిన తర్వాత అభివృద్ధి జరుగుతుందనే ఆశతో పేద, మధ్యతరగతి ప్రజలు అప్పులు చేసి కొనుగోలు చేసిన స్థలాలనుభూకబ్జాదారులులక్ష్యంగా చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జేసీబీలు, డోజర్లతో స్థలాలను చదును చేసి హద్దు రాళ్లను తొలగిస్తూ కబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.
జిల్లా సాధన కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా సంఘాలు దీర్ఘకాలంగా పోరాటం చేశారని గుర్తుచేస్తూ, ఇప్పుడు అదే ప్రాంతంలో ప్రజలు ప్లాట్లు కొనడానికే భయపడే పరిస్థితి నెలకొనడం దురదృష్టకరమన్నారు. "మార్కాపురం జిల్లా ఏర్పాటుతో లాభం భూకబ్జాదారులకేనా?" అని ప్రశ్నించారు.
భూకబ్జాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పేదలు, బడుగు బలహీన వర్గాల పక్షాన కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ నిలుస్తుందని, అవసరమైతే శాంతియుత ఆందోళనలకు కూడా సిద్ధమని స్పష్టం చేశారు..

# పోలవరం ఫెర్రీ వేలం వాయిదా

**తూర్పుగోదావరి/ సీతానగరం/ ఏప్రియల్ 22/ జనసముద్రం న్యూస్ :**

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరగాల్సిన పురుషోత్తపట్నం – పోలవరం ఫెర్రీ వేలం పాట వాయిదా పడింది. టెండరు నిబంధనలపై బిడ్డర్లు అభ్యంతరం వ్యక్తం చేయడం, అలాగే పోలవరం అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకాకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎంపీడీవో ఎం.భారతి ఓ ప్రకటనలో వివరించారు. తిరిగి ఈ వేలం పాటను ఏప్రిల్ 28న (మంగళవారం) ఉదయం 11 గంటలకు నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు.

# గంగాధర్ ఆటో ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

**తూర్పుగోదావరి/సీతానగరం/**
**ఏప్రియల్ 22/ జనసముద్రం న్యూస్ :**

స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద గంగాధర్ ఆటో ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో బుధవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పలివెల వీరబాబు, గుర్రాల స్వామి ముఖ్య అతిథులుగా హాజరై, నిర్వాహకుల సేవా దృక్పథాన్ని అభినందించారు. ఈ కేంద్రం ద్వారా నిత్యం చల్లని తాగునీరు అందుబాటులో ఉంటుందని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. వేసవి ముగిసే వరకు ఇటువంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని గంగాధర్ ఫ్రెండ్ సర్కిల్ సభ్యులు తెలిపారు.



# మలేరియా కీటక జనిత వ్యాధి నియంత్రణ కార్యక్రమ పోస్టర్లను ఆవిష్కరించిన పల్నాడు జిల్లా కలెక్టర్




**జనసముద్రంన్యూస్, నర్సరావుపేట, పల్నాడు జిల్లా, ఏప్రిల్ 22;**

ఈ నెల 25న ప్రపంచ మలేరియా దినోత్సవం నేపథ్యంలో నర్సరావుపేట పట్టణంలోని కలెక్టరేట్ ఎస్సార్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో మలేరియా కీటక జనిత వ్యాధి నియంత్రణ కార్యక్రమం పోస్టర్లను పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా బుధవారం విడుదల చేశారు.

# అమ్మవారి. సేవలో పోతూరి రామరాజు

**నరసాపురం ఏప్రిల్ 22 జనసముద్రం**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**

నరసాపురం మండలం పీఎం లంక గ్రామంలో శ్రీశ్రీశ్రీ మారమ్మ మహాలక్ష్మమ్మ అమ్మవార్ల జాతర మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు మరియు ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, మాజీ పీఎం లంక గ్రామ అధ్యక్షులు తిరుమాని ప్రసాద్, పీఎం లంక గ్రామ అధ్యక్షులు తిరుమాని అర్జునరావు, తిరుమాని రాజు, తెలుగు యువత అధ్యక్షులు నాగిడి రాంబాబు, కో యూనిట్‌సంకరపు వరకుమార్ తదితరులు పాల్గొన్నారు.







# ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ డెలివరీ బాయ్స్ మోసాలు

- గ్యాస్ వినియోగదారులారా జాగ్రత్త..
- మీ ఓటీపీ అడిగితే ఒకటికి రెండుసార్లు ఆలోచించండి!




**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఏప్రిల్ 22;**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని కొందరు ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ డెలివరీ బాయ్స్ తీరు ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. సిలిండర్ డెలివరీ చేయకుండానే ఓటీపీ అడుగుతూ వినియోగదారులను మోసం చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పలు మోసపోయిన వారు హెచ్చరిస్తున్నారు.

**ఏం జరుగుతోంది?**

సాధారణంగా గ్యాస్ సిలిండర్ ఇంటికి వచ్చినప్పుడు మాత్రమే డెలివరీని ధృవీకరించడానికి ఓటీపీ చెప్పాల్సి ఉంటుంది. అయితే, మాచర్లలోని కొందరు ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ డెలివరీ బాయ్స్ సిలిండర్ వచ్చింది అని మీకు కాల్ చేసి ఓటిపి అడుగుతారు. సిలిండర్ డెలివరీ చేయకముందే వాళ్లు ఓటీపి తీసుకుంటారు. అలా ఓటిపి చెప్పారంటే మీ గ్యాస్ డెలివరీ ఇచ్చినట్టే. ఆ గ్యాస్ సిలిండర్ మాయం కనీసం గ్యాస్ ఏజెన్సీ ఆఫీస్ కి వెళ్లినా పట్టించు కోరు. కాబట్టి జాగ్రత్తగా సిలిండర్ మీ ఇంటికి వచ్చిన తర్వాతే (ఓటిపి) చెప్పండి అని, గ్యాస్ ఏజెన్సీ వారు మోసం చేసిన డెలివరీ బాయ్స్ ని తీసేశామని వినియోగదారులకు తెలియపరచవలసిందిగా కోరుకుంటున్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.





**జనసముద్రం న్యూస్**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్**
అశ్వాపురం మండల పరిధిలోని మిట్టగూడెం గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని లబ్ధిదారు మీడియం లక్ష్మి శు భాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి గృహప్రవేశ వేడుకలో పాల్గొని, కొత్త ఇంటిలో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.


ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సూర్య ప్రకాష్, ఎంఈఓ,ఎంపీడీవో ముత్యాలరావు, హౌసింగ్ ఏఈ ఉదయ్, పంచాయతీ సెక్రెటరీ సర్పంచ్ జిమ్మ జాన్సీ, అమ్మగారిపల్లి సర్పంచ్ ఇర్ప కవిత, ఉప సర్పంచ్ శీలం సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఉసా అనిల్, సజ్జ రమేష్, జమ్మలమడి రామారావు, వాసిరెడ్డి రమేష్, కరణం రాజేశ్వరరావు,లంకమల కొండలరావు, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్స్ గొల్లపల్లి నరేష్ కుమార్, వేముల విజయ్, సోషల్ మీడియా కోలా శశికాంత్, వార్డు సభ్యులు మడకం కాసులమ్మ, మేకల కళావతి, కొర్స నాగేశ్వరావు, జిమ్మ జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఖర్గే వ్యాఖ్యలకు వ్యతిరేకంగా బీజేపీ నిరసన గౌతమ్ నగర్‌లో దిష్టిబొమ్మ దహనం



**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ,**
**22 ఏప్రిల్ (జన సముద్రం న్యూస్)**
కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ బీజేపీ నాయకులు గౌతమ్ నగర్ డివిజన్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. రామచంద్ర రావు పిలుపు మేరకు గౌతమ్ నగర్ చౌరస్తాలో ఖర్గే దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, దేశ ప్రధానిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని, ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి నాయకుడు బాధ్యతగా మాట్లాడాలని పేర్కొన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు ప్రజల్లో తప్పుదారి పట్టించే ప్రమాదం ఉందని వారు విమర్శించారు. నిరసన కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సూర్నర్ లక్ష్మణరావు ఆధ్వర్యంలో వాసంశెట్టి శ్రీనివాస్, అడ్వకేట్ శ్రీనివాస్, అమర్, బలరాం, వెంకట్, కిషోర్, విజయ్, వెంకట్ యాదవ, వాసుదేవ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలి:
## పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పిలుపు.





**జనసముద్రం న్యూస్**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**
**మణుగూరు మండలం ఏప్రిల్ 22 :**
రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస రెడ్డి ఈ నెల 23వ తేదీ (గురువారం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో పర్యటించనున్నారు.

ఈ పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు మరియు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి మంత్రి పర్యటనను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే కోరారు.

మంత్రి గ పర్యటన షెడ్యూల్ వివరాలు:

ఉదయం 07:30 గంటలకు: తొగ్గుడెం గ్రామంలో రెడ్డి సంక్షేమ సమాఖ్య ఆధ్వర్యంలో నిర్మించనున్న "రెడ్డి కళ్యాణ మండపం" నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు.

ఉదయం 08:00 గంటలకు: లంకమల్లారంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ నివాస విద్యాలయం తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ టి టి డబ్ల్యూ ఆర్ ఈ ఐ ఎస్లో రూ. 2.70 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన "డార్మిటరీ బ్లాక్" ను ప్రారంభోత్సవం చేస్తారు.

అనంతరం: లంకమల్లారం గ్రామం నుండి తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల జూనియర్ కళాశాల టీ టీ డబ్ల్యూ ఆర్ జె సీ వరకు కోటి రూపాయల వ్యయంతో చేపట్టనున్న బి.టి. రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తారు. ముఖ్య విజ్ఞప్తి "ప్రభుత్వం చేపడుతున్న కోట్లాది రూపాయల అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలి. మణుగూరు మండల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్న మంత్రి పొంగిలేటి కి ఘనస్వాగతం పలికేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ శ్రేణులు తరలిరావాలి" అని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు.

# పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా:-సర్పంచ్ రవి







**జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 22: డిండి :-**
నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం నిర్వహించిన 5 వ తరగతి విద్యార్థులకు ఫేర్వెల్ సెలబ్రేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ నల్లగంతుల రవి పాల్గొన్నారు. ఈ

కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు ప్రాథమిక పాఠశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు,ఆరవ తరగతికి స్థానిక పాఠశాలల్లో అడ్మిషన్స్ పొందాలని,ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించాలని ఆయన అన్నారు.ప్రాథమిక పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు.ప్రాథమిక పాఠశాలలో 205 మంది విద్యార్థులతో కలకలలాడుతుందని,

ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం చక్కగా పనిచేస్తున్నందుకు విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు నృత్య ప్రదర్శన గావించారు. ఈ సందర్భంలో 5 వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గీతాంజలి రెడ్డి,హై స్కూల్ సీనియర్ ఉపాధ్యాయులు తిరుపతయ్య ,రిటైర్డ్ టీచర్ వంగాల శేఖర్ రెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామారావు,ఉపాధ్యాయ బృందము,విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు

# డ్వాక్రా సీఏ లకు సెల్ ఫోన్లు పంపిణి





**నరసాపురం ఏప్రిల్ 22 జనసముద్రం**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**
నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున డ్వాక్రా మహిళలకు సెల్ ఫోన్లు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్, నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, వైస్ చైర్మన్ అందే రామకృష్ణ, నాగిడి రాంబాబు కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు డ్వాక్రా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాల్వంచలో లేడీస్ జిమ్ జుంబా స్టూడియో ఏర్పాటు

## ఎమ్మెల్యే కూనంనేనితో కలిసి ప్రారంభించిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు .





**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్;**
పాల్వంచ పట్టణ పరిధి 40వ డివిజన్ లో లేడీస్ జిమ్ జుంబా స్టూడియో ప్రారంభోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు మేయర్ మూడ్ గణేష్, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత హాజరయ్యారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో అత్యాధునిక సదుపాయాలతో జిమ్ ఏర్పాటు చేయడం పట్లహర్షంవ్యక్తం చేస్తు నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓలంపిక్ అధ్యక్షులు యుగంధర్ రెడ్డి,ఉపాధ్యక్షులు వై వెంకటేశ్వర్లు,జిమ్ ట్రైనర్ సింధు,6వ డివిజన్ కార్పొరేటర్ బిఎస్ రావు,5వ డివిజన్ కార్పొరేటర్ నూకల సరిత,2వ డివిజన్ కార్పొరేటర్ భవిత కిరణ్,40వ డివిజన్ కార్పొరేటర్ సాయిబాబా,
41వ డివిజన్ కార్పొరేటర్ అన్నపూర్ణ ,45వ డివిజన్ కార్పొరేటర్ దంతేబోయిన నరేష్, మాజీ పెద్దమ్మ తల్లి గుడి చైర్మన్ మహిపతి రామలింగం,యువజన కాంగ్రెస్ నాయకులు భరత్ మరియు పురప్రముఖులు, యువత,మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ద్వారకా తిరుమలలో నేత్రపర్వంగా శివ కళ్యాణం.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఏప్రిల్ 22 ద్వారకా తిరుమల.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఉపాలయమైన క్షేత్ర పాలకునిగా విరాజిల్లుతున్న శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి ఆలయంలో శివదేవుని కళ్యాణ మహోత్సవం బుధవారం నేత్రపర్వంగా జరిగింది. ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని వైభవంగా నిర్వహించిన ఈ వేడుకల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ముందుగా ఆలయ అర్చకులు ఆలయ ముఖా మండపంలో ఏర్పాటు చేసిన వేదికపై గంగా, పార్వతి సమేత శివయ్య కళ్యాణమూర్తులను ఉంచి అర్చకులు పుష్పలంకారాలు చేశారు. శుభ ముహూర్త సమయంలో నూతన వధూవరుల శిరస్సులపై జీలకర్ర బెల్లం ధరింపజేసి మాంగల్య ధారణ, తలంబ్రాలు, మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి కల్యాణాన్ని అత్యంత వైభవోపేతంగా జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram